# భారత్‌లో హృదయ సంబంధ వ్యాధుల సమస్యలు ఎక్కువగా ఉందా?!

## (29 సెప్టెంబర్ 'ప్రపంచ హృదయ దినం' సందర్భంగా)

మానవ శరీరంలో హృదయం అతి ముఖ్యమైన అవయవంగా గుర్తించబడి, శరీర కణజాలానికి ఆక్సీజన్, పోషకాలను అందిస్తూనే మలిన పదార్థాలను విసర్జించుటలో దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 18.6 మిలియన్ల ప్రజానీకం గుండె, రక్తనాళాల రుగ్మతలైన హృదయనాళాల (కార్డియోవాస్క్యులార్ డిసీజెస్,సివిడి) అనారోగ్యాల సమస్యలతో చనిపోవడం జరుగుతున్నదని డబ్ల్యూహెచ్ఓ అంచన వేస్తున్నది. నాన్-కమ్యూనికెబుల్ డిసీజెస్, యన్‌సిడి (సంక్రమించని వ్యాధులు) వర్గంలో దాదాపు సగం మంది రోగులు హృదయ సంబంధ వ్యాధులతో చనిపోవడం నమోదు అవుతున్నది.

### ప్రపంచ హృదయ దినం-2022 నినాదం:

ప్రపంచంలోని కోట్ల ప్రజలకు కోవిడ్-19 వ్యాధి ప్రాణాంతకంగా మారడం చూశాం, ఎందరినో కోల్పోయాం కూడా. గుండె సంబంధ వ్యాధుల పట్ల సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడానికి 'ప్రపంచ హృదయ సమాఖ్య (వరల్డ్ హార్ట్ ఫెడరేషన్)' చొరవతో ప్రతి ఏట 29 సెప్టెంబర్‌న 'ప్రపంచ హృదయ లేదా గుండె దినం (వరల్డ్ హార్ట్ డే)' పాటించుట 2000ల నుంచి ఆనవాయితీగా మారింది. ప్రపంచ హృదయ దినం-2023 నినాదంగా 'హృదయాన్ని వాడుకుందాం : హృదయాన్ని తెలుసుకుందాం (యూజ్ హార్ట్ : నో హార్ట్)' అనబడే అంశాన్ని తీసుకున్నారు. గుండె సంబంధ ఆరోగ్య అవగాహన కలిగి సమాజ హితం కోరుతూ మన గుండె జ్ఞానాన్ని పది మందితో పంచుకోవడం అలవాటు చేసుకోవాలి.

### హృద్రోగాలకు కారణాలు, కట్టడులు:

అధిక రక్త పోటు, మధుమేహం, జంక్ ఫుడ్, స్థూలకాయం, పొగ తాగడం, గాలి కాలుష్యం, ఆల్కహాల్ సేవనం లాంటి కారణాలతో గుండె సంబంధ అనారోగ్యాలు కలుగుతాయి. ఆరోగ్యకర ఆహారం తీసుకోవడం, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం, పొగ తాగే అలవాటును త్యజించడం, స్థూలకాయాన్ని రాకుండా జాగ్రత్త పడడం, బిపి/షుగర్ లేకుండా చూసుకోవడం, తరుచుగా గుండె పరీక్షలు చేసుకోవడం, శారీరక వ్యాయామం చేయడం లాంటి అంశాలతో హృదయ సంబంధ వ్యాధులు రాకుండా ఉంటాయి.

అసంబద్ధ ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం పాటించక పోవడంతో కనీసం 80 శాతం గుండె జబ్బులు, గుండె పోటులతో అకాల మరణాలు సంభవిస్తున్నారు. వ్యక్తులు, కుటుంబాలు, సమాజం, ప్రభుత్వాలు సమన్వయంతో కదులుతూ, గుండె ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలి. ఆరోగ్యకర గుండె అందరి ప్రాథమిక హక్కు అని తెలుసుకుందాం. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం ప్రతి ఐదుగురిలో నలుగురు హృద్రోగులు హార్ట్ అటాక్, స్ట్రోక్‌లతోనే మరణిస్తున్నారు. గుండె జబ్బులు అన్ని వయసుల వారికి వస్తున్నప్పటికీ, 50 ఏళ్ళు దాటిన వ్యక్తులలో, వయోవృద్ధులలో అధికంగా కనిపిస్తున్నాయి.

### భారతీయ గుండెలు:

2025 వరకు యన్‌సిడి రోగుల మరణాలను 25 శాతం తగ్గించాలని అంతర్జాతీయ సమాజం నిర్ణయం తీసుకుంది. ప్రపంచ మరణాల్లో 31 శాతం గుండె సంబంధ వ్యాధులతోనే జరుగుతున్నాయని తేలింది. భారతదేశంలో 1990 వివరాల ప్రకారం 15.2 శాతం గుండె సంబంధ మరణాలు నమోదు కాగా, 2016లో 28.1 శాతానికి పెరగడం విచారకరం. ఇండియాలోని పంజాబ్, కేరళ, తమిళనాడులలో గుండె జబ్బులు అధికంగా బయట పడుతున్నాయి. హృదయ పరిపూర్ణ ఆరోగ్యానికి మంచి పోషకాహారం, శారీరక వ్యాయామం, ఆల్కహాల్/పొగాకులకు దూరంగా ఉండడం, స్థూలకాయం రాకుండా చూసుకోవడం, బిపి/షుగర్ సమస్యలు లేకపోవడం లాంటి జాగ్రత్తలు విధిగా తీసుకోవాలి.

గుండెను ప్రేమగా చూసుకుందాం, హృదయ కవాటాలను తెరిచి సభ్య సమాజ గుండె ఆరోగ్య పరిరక్షణకు మనసారా అవగాహన కల్పిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# నెక్కొండలో గుర్రం జాషువా 128 వ జయంతి వేడుకలు



వరంగల్, సెప్టెంబర్ 28:నెక్కొండ మండల కేంద్రంలో నీ స్థానిక అంబేద్కర్ సెంటర్ లోప్రముఖ కవి.పద్మభూషణ్. మాజీ శాసనమండలి సభ్యులు . గుర్రం జాషువా గారి 128 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. చిత్రపటానికి పూలమాల అలంకరణచేయడం జరిగింది. జాషువా గారు ఎన్నో కుల వివక్షతలను ఎదుర్కొన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపడం కోసంఅనేక సామాజిక చైతన్య రచనలను చేసి ప్రజలను తన రచనల ద్వారా మేలుకొలివినాడు. గబ్బిలం. పిరదోసి.వంటి గొప్ప కావ్యాలు రచించారు. కవి కోకిల పద్మభూషణ్ వంటి మహా గొప్ప పేరు ప్రతిష్టలు పొందినారు.సమైక్య ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులుగా పనిచేశారు. గుంటూరులోని లూథరన్ బిఈడి కళాశాలలో లెక్చరర్ గా10 సంవత్సరాల పాటు పనిచేశారు.రాజమండ్రిలో సినిమా వాచకుడిగా పనిచేశారు. అట్టడుగు వర్గంలో జన్మించి అత్యున్నతమైన రచనలు చేసి పేరు ప్రతిష్టలు పొందిన మహా గొప్ప కవి గుర్రం జాషువా జీవితం నేటితరం విద్యార్థులకు యువకులకు ఎంతో ఆదర్శం. రెండు తెలుగు రాష్ట్రాలలోగుర్రం జాషువా కళా విజ్ఞాన పీఠాలను ఏర్పాటు చేయాలి.తెలుగు రాష్ట్రాలలోని ప్రతి యూనివర్సిటీలలో తెలుగు విభాగం లోపరిశోధనలు జరగాలి ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి . డాక్టర్. ఈదునూరి.వెంకటేశ్వర్లు. ఓఖీఖూ బీూ నర్సంపేట డివిజన్ ఇంచార్జి. వద్దూరి. కుమారస్వామి. పబ్లిక్ ప్రాసిక్యూటర్ .ఓఆ. అబ్దుల్ నబీ.దళిత నాయకులుకొంగర సూర్యారావు.కందిక. శ్రీనివాస్. వద్దూరి. సంపత్‌గడ్డం. రమేష్.చెరుకు. యాకంతాం. మాదారపు. మాణిక్యం. మైదం. రాజు. ఈదునూరి.శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాగల మూడురోజుల పాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాగల మూడురోజుల పాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం నుంచి శనివారం వరకు ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఇప్పటికే అల్పపీడనం ఏర్పడింది. దీనికి తోడు ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని, ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురువనున్నట్లు వాతావరణశాఖ చెప్పింది.మరో వైపు హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో జల్లులు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గరిష్ఠంగా 30 డిగ్రీలు, కనిష్ఠంగా 22 డిగ్రీలు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల గాలులు పశ్చిమ దిశ నుంచి వీస్తాయని వివరించింది. మరో వైపు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిశాయి.

# ఉండవల్లిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ అయ్యన్నపాత్రుడు

రాజమహేంద్రవరం సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఉండవల్లి ఓ ఊసరవెల్లి అని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. స్కిల్ కేసు సీబీఐ కి ఇవ్వాలని అడగడం ఏంటి అని అన్నారు. కేసులో ఒక్క ఆధారం అయినా ఉందా అని ప్రశ్నించారు. జగన్ వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబున్ను జైల్లో పెట్టారు దీనికి ఉండవల్లి వత్తాసా అంటూ మండి పడ్డారు. చంద్రబాబు పాలనలో బ్రాందీ సీసాలు చూపించి ఇప్పుడు జగన్ పాలనలో ఎందుకు కళ్లు మూసుకున్నావని ప్రశ్నించారు. జగన్ పాలనలో తిరుపతి కొండపైకి ఎన్నో అక్రమాలు జరిగాయని.. అయినా ఉండవల్లి ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. దేవుడి కి అన్యాయం జరిగినా ఎందుకు మాటాడలేదని అన్నారు. పక్కనే గోదావరిలో ఇసుక మాయం అయిపోతున్నా ఎందుకు మాట్లాడలే దని అన్నారు. అందులో వాటా ఉందా అని ప్రశ్నించారు. రా మోజీపై ఒక్కరూ కూడా ఫిర్యాదు చే యకపో యినా జగన్ ఇబ్బంది పెడుతు న్నా రని... అయినా ఉండవల్లి ఎందు కు మాట్లాడడం లేదని అన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల గురించి ఎందుకు మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ డైరెక్షన్‌లో ఉండవల్లి పని చేస్తున్నారని అయ్యన్నపాత్రుడు ఆరోపించారు.

# నిద్రావస్థలో ఉన్న విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు చనిపోయాయా?

బెంగళూర్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);చంద్రుని ఉపరితలంపై సూర్యోదయం అయినప్పటి నుంచి.. నిద్రావస్థలో ఉన్న విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను తిరిగి మేల్కొలికపేందుకు ఇస్రో సంస్థ తన ప్రయత్నాలు ముమ్మరం చేసింది. కానీ.. ఇంతవరకు వాటి నుంచి ఎలాంటి స్పందన లేదు. నిజానికి.. సెప్టెంబర్ 22వ తేదీన చంద్రునిపై సూర్యకిరణాలు పడిన తర్వాత, సోలార్ ప్యానెల్స్ ద్వారా ఆ శక్తిని గ్రహించి, ఆ రెండు పరికరాలు తిరిగి మేలుకుంటాయని ఇస్రో శాస్త్రవేత్తలు భావించారు. కానీ.. రోజులు గడుస్తున్నా ఫలితాలు రాకపోవడంతో, అవి తిరిగి మేలుకుంటాయన్న ఆశలు సన్నగిల్లుతున్నాయి. బహుశా.. చంద్రయాన్-3లోని పరికరాలు అక్కడి అతిశీతల పరిస్థితులకు తట్టుకోలేక చనిపోయి ఉండొచ్చని ఇస్రో శాస్త్రవేత్తలు అనుకుంటున్నారు.నిజానికి.. ఈ చంద్రయాన్-3 మిషన్‌ని ఒక లూనార్ డే (భూమిపై 14 రోజులకు సమానం) మాత్రమే పని చేసేలా ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించారు. అయితే.. చంద్రుని ఉపరితలంపై కాలుమోపిన తర్వాత ల్యాండర్, రోవర్‌తో పాటు ఇతర పేలోడ్స్ 10 రోజుల్లోనే తమ లక్ష్యాన్ని పూర్తి చేశాయి. చంద్రునిపై పరిశోధనలు జరిపి, ఎంతో కీలకమైన సమాచారాలను భూమికి అందజేశాయి. దీంతో.. ఈ మిషన్ జీవితాకాలాన్ని పొడిగించేందుకు ఇస్రో ప్రయత్నించింది. చంద్రునిపై సూర్యాస్తమయానికి ముందే.. పరికరాల కార్యకలాపాలను మూసివేసి, స్లీప్ మోడ్‌లోకి పంపించేశారు. చంద్రునిపై తిరిగి సూర్యకాంతి పడినప్పుడు.. దక్షిణ ధ్రువంలో ఉన్న ల్యాండర్, రోవర్‌లు ఆ శక్తిని గ్రహించి, తిరిగి మేల్కొలపవచ్చని ఇస్రో సంస్థ భావించింది. కానీ.. ఈ ప్రణాళిక అనుకున్న రీతిలో వర్కౌట్ అవ్వలేదు. ల్యాండర్, రోవర్ తిరిగి నిద్రావస్థ నుంచి బయటకు రాలేదు.ఇందుకు ఓ బలమైన కారణం ఉంది. అదేమిటంటే.. చంద్రునిపై రాత్రివేళ అతిశీతల (మైనస్ 200 డిగ్రీల కన్నా ఎక్కువగా) ఉష్ణోగ్రత ఉంటుంది. అంతటి తీవ్రమైన పరిస్థితులను తట్టుకునేలా ల్యాండర్, రోవర్‌లోని పరికరాలను రూపొందించలేదు. దీంతో.. అవి పూర్తిగా గడ్డకట్టుకుపోయి, నాశనం అయ్యిండొచ్చు. ఈ అంశంపై ఇస్రో మాజీ చీఫ్ ఏఎస్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతీ గంటకు ల్యాండర్, రోవర్‌లు తిరిగి మేలుకుంటాయన్న ఆశలు మసకబారుతున్నాయన్నారు. బహుశా ఈ మిషన్‌లోని చాలా బాగాలు చంద్రునిపై తీవ్రమైన చలికి తట్టుకోలేక నాశనమై ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఒకవేళ చంద్రయాన్-3 మేల్కోకపోయినా.. ఇది అఖండ విజయం సాధించిందని తెలిపారు. కాగా.. అమెరికా, చైనా, రష్యా తర్వాత చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది.

# పౌర విమానయాన మంత్రిత్వ శాఖ డీ జీ సీ ఏ, ఏ ఈ ఆర్ ఏ మరియు ఏ ఏ ఐ లలో ఉద్యోగాల భర్తీ కి విస్తరణ కోసం పలు చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:పౌర విమానయాన మంత్రిత్వ శాఖ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీ జీ సీ ఏ), ఎయిర్‌పోర్ట్స్ ఎకనామిక్ రెగ్యులేటరీ అథారిటీ (ఏ ఈ ఆర్ ఏ ) మరియు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (౦౦ఎ)లో సంస్థాగత బలోపేతం మరియు ఉద్యోగుల నియామకం కోసం పలు చర్యలు చేపట్టింది.

డీ జీ సీ ఏ నియంత్రణ మరియు పర్యవేక్షణ విధులను నిర్వహించడానికి అర్హత కలిగిన మరియు అనుభవజ్ఞులైన ఎయిర్‌క్రాఫ్ట్/ఏరోనాటికల్ ఇంజనీర్లు, పైలట్లు మరియు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌ల బృందాన్ని నియమించింది. ఈ రంగంలో సురక్షితను అందించడానికి సహాయపడే డిజిసిఎలో మొత్తం 416 కొత్త స్థానాలు ఏర్పాటయ్యాయి, . దశల వారీగా పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో 114 పోస్టులను ఇప్పటికే భర్తీ చేశారు.

ఏ ఈ ఆర్ ఏ అనేది భారతదేశంలోని విమానాశ్రయాల ఆర్థిక నియంత్రణను పర్యవేక్షించే ఒక స్వతంత్ర నియంత్రణ సంస్థ. దీని ప్రధాన లక్ష్యాలలో ప్రధాన విమానాశ్రయాల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించడం సమాన పోటీ ఆవరణాన్ని సృష్టించడం, విమానాశ్రయ సౌకర్యాలలో పెట్టుబడిని ప్రోత్సహించడం మరియు ఏరోనాటికల్ సేవలకు సుంకాలను నియంత్రించడం వంటివి ఉన్నాయి.ఏ ఈ ఆర్ ఏ ద్వారా విధులను త్వరితగతిన నిర్వర్తించడం కోసం పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సమ్మతితో మొత్తం 10 కొత్త పోస్టులు సృష్టించబడ్డాయి. ఈ 10 పోస్టుల్లో 5 భర్తీ అయ్యాయి. మిగిలిన పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నారు. ఇది కాకుండా ఇప్పటికే ఉన్న పోస్టుల్లో 27 ఖాళీలు ఉన్నాయి. వాటిలో 24 భర్తీ చేయబడ్డాయి మరియు మిగిలిన 3 భర్తీ ప్రక్రియలో ఉన్నాయి.

ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏ ఏ ఐ) విమాన ప్రయాణ భద్రత మరియు సామర్థ్యానికి కట్టుబడి ఉంది. ఈ దిశలో అవసరమైన సంఖ్యలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ నియామకం మరియు శిక్షణతో సహా అనేక చర్యలు చేపట్టింది. పెరుగుతున్న విమాన ప్రయాణ డిమాండ్‌కు అనుగుణంగా రెండు దశల్లో 796 అదనపు ఏ టీ సీ ఓ పోస్టులు సృష్టించబడ్డాయి.మే 2022లో 340 పోస్టులు మరియు ఏప్రిల్ 2023లో 456 పోస్టులు. ఏ టీ సీ ఓల పోస్టుల భర్తీకి కూడా చర్య తీసుకోబడింది.

# టీఎస్పీఎస్సీపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీఎస్పీఎస్సీ( రూల్స్ పాటించకపోవడంతో గ్రూప్1 మళ్లీ రద్దు అయింది. జూన్ 11వ తేదీన నిర్వహించిన గ్రూప్1 రద్దు చేసన్తూ హైకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. గ్రూప్1ను మళ్లీ నిర్వహించాలి. టీఎస్పీఎస్సీ రూల్స్‌ను పాటించలేదని.. నోటిఫికేషన్‌లో ఇచ్చిన విధంగా అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ ఎందుకు తీసుకోలేదు టీఎస్పీఎస్సీ రూల్స్ పాటించకపోవడంతో 2,33,506 మంది అభ్యర్థులు నష్టపోయారు. టీఎస్పీఎస్సీ పరీక్షను సరిగా నిర్వహించకపోవడంతో ఆరుగాలం కష్టపడిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు" అని టీఎస్పీఎస్సీ పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. టీఎస్పీఎస్సీ పరీక్ష సమయంలో బయోమెట్రిక్ తీసుకోకపోవడంతో గ్రూప్1 రాసి తీవ్రంగా నష్టపోతున్నామని ముగ్గురు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టు ను ఆశ్రయించారు. దీంతో బుధవారం నాడు ఈ అంశంపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు టీఎస్పీఎస్సీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది

# గుజరాత్ లోని అహమదాబాద్ లో సైన్స్ సిటీ ని సందర్శించిన ప్రధాన మంత్రి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:గుజరాత్ లోని అహమదాబాద్ లో గల సైన్స్ సిటీ ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న సందర్శించారు. ఈ సందర్భం లో ఆయన రోబోటిక్స్ గేలరీ ని, నేచర్ పార్కు ను, అక్వేటిక్ గేలరీ ని, ఇంకా శార్క్ టనల్ ను చూశారు, అలాగే ప్రదర్శన ను కూడా చూశారు.

ప్రధాన మంత్రి ఎక్స్ మాధ్యం లో కొన్ని ట్వీట్ లలో ఈ క్రింది విధం గా తన మనోభావాల ను వెల్లడి చేశారు :"ఈ రోజు న ఉదయం పూట గుజరాత్ సైన్స్ సిటీ లో కనులపండుగ గా ఉన్న అనేక దృశ్యాల ను చూశాను. మొదట గా రోబోటిక్స్ గేలరీ కి వెళ్ళాను, అక్కడ రోబోటిక్స్ యొక్క అపారమైనటువంటి సంభావ్యతల ను ఎంతో చక్కగా ప్రదర్శన కు ఉంచడం జరిగింది. ఈ సాంకేతికత లు ఏ విధం గా యువతీ యువకుల లో ఆసక్తి ని రేకెత్తిస్తున్నదీ గమనించి నప్పుడు సంతోషం కలిగింది."

"డిఆర్ డిఒ రోబో లు, మైక్రోబాట్స్, ఒక వ్యవసాయ ప్రధానమైన మరమనిషి, మెడికల్ రోబోలు, స్పేస్ రోబో లతో పాటు మరెన్నింటినో రోబోటిక్స్ గేలరీ లో ప్రదర్శించడమైంది. ఈ సమ్మోహక ప్రదర్శన ల మాధ్యం ద్వారా, ఆరోగ్య సంరక్షణ, తయారీ మరియు నిత్య జీవనం లో రోబోటిక్స్ యొక్క పరివర్తనాత్మకమైనటువంటి శక్తి స్పష్టం గా అగుపించింది."

"రోబోటిక్స్ గేలరీ లో ఉన్న కేఫే లో మరమనిషి తీసుకు వచ్చి అందించిన ఒక కప్పు తేనీటి ని కూడా సేవించి ఆనందించాను."

"సందడి గా ఉన్న గుజరాత్ సైన్స్ సిటీ లో నేచర్ పార్క్ ప్రశాంతమైన మరియు ఆహ్లాదకరమైన స్థలం లా తోచింది. ప్రకృతి ప్రేమికులు మరియు వృక్ష వైజ్ఞానికులు చూసితీరవలసిన చోటు ఇది. ఈ ఉద్యానం జీవ వైవిధ్యాన్ని ప్రోత్సహించడం ఒక్కటే కాకుండా ప్రజల కు విషయాల ను నేర్చుకొనేటటువంటి వేదిక వంటిది గా కూడాను ఉన్నది."

"అమిత శ్రద్ధ తో దిద్ది తీర్చినట్లు ఉన్న నడక మార్గాల గుండా సాగిపోతుంటే దారి మధ్యలో వివిధ అనుభవాలు ఎదురు అవుతాయి. అది పర్యావరణ సంరక్షణ మరియు స్థిరత్వానికి సంబంధించిన విలువైన పాఠాల ను అందించేది గా ఉంది. కేక్టస్ గార్డెన్, బ్లాక్ ప్లాంటేశన్, ఆక్సిజన్ పార్కు మరియు ఇతర ఆకర్షణీయమైన ప్రదేశాల ను కూడా తప్పక చూడగలరు."

# గ్రూప్1 పరీక్షలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : తెలంగాణ హైకోర్టు గ్రూప్1 పరీక్షలను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ అన్నారు. బుధవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.."సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ యువత జీవితాలతో అడుకుంటున్నారు. టీఎస్పీఎస్సీ సరైన రూల్స్ పాటించకపోవడంతో 12 సార్లు ప్రశ్నాపత్రాలు లీకయ్యాయి. యువతలకి ఉద్యోగాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోంది. తిరిగి పరీక్షలు పెట్టినప్పుడు .. ఏజ్ రెలాక్సేషన్ ఉండాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. తిరిగి మళ్లీ పరీక్షలు రాయలంటే ప్రభుత్వమే ఆర్థిక సాయం అందించాలి. రద్దయిన పరీక్షలకు బాధ్యత వహిస్తూ.. కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేయాలి." అని మధుయాష్కీ పేర్కొన్నారు.

సీబీఐతో దర్యాప్తు చేయించాలి

నిరుద్యోగుల పక్షాన ఎన్.ఎస్.యూ.ఐ మొదటి నుంచి పోరాటం చేస్తోందని ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షుడు బల్మూరు వెంకట్ వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అర్హత గల నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే వరకు అండగా ఉంటాం. టీఎస్పీఎస్సీలో అక్రమాలు జరిగాయని తెలినా కూడా వారిపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుంది. టీఎస్పీఎస్సీపై సీబీఐ దర్యాప్తుకు ప్రభుత్వం ఎందుకు నిరాకరిస్తోందని బల్మూరు వెంకట్ ప్రశ్నించారు.

# కేంద్ర జల సంఘానికి తెలంగాణ ప్రభుత్వంలేఖ

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కేంద్ర జల సంఘానికి తెలంగాణ ప్రభుత్వం బుధవారం లేఖ రాసింది. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో అభ్యంతరాలను పట్టించుకోవడం లేదంటూ సెంట్రల్ వాటర్ బోర్డు చైర్మన్‌కు రాష్ట్ర ఈఎన్‌సీ మురళీధర్ లేఖ రాశారు. పోలవరం బ్యాక్ వాటర్‌తో 954 ఎకరాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. తొమ్మిది అంశాల్లో ఒక్కదానిపై ఏపీ చర్యలు తీసుకోలేదని ఈఎన్‌సీ పేర్కొన్నారు.పీపీఏ నుంచి సమన్వయం లోపం ఉందని లేఖలో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. సుప్రీంకోర్టు లో కేంద్రం నివేదించినట్లు క్షేత్రస్థాయి లో చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వం తెలిపింది. సీడబ్ల్యూసీ, పీపీఏ భేటీల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేఖలో ప్రభుత్వం పేర్కొంది. ఈ విషయంలో తక్షణమే చర్యలు చేపట్టాలని జల సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

# శివసేవ సేన పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాలి



హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతి పురస్కరించుకొని శివ సేవ సేన పార్టీ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అణువణువూ స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త,స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా ఎన్నో పదవులను నిర్వహించిన బాపూజీ, తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యజించి నిబద్ధత కలిగిన నేతగా చరిత్రలో నిలిచారు. బాపూజీని స్ఫూర్తిగా తీసుకుని యువత ఆదర్శంగా నిలవాలని తెలంగాణ కోసం ఉద్యమం చేసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించడం జరిగింది.. బడుగు, బలహీనవర్గాల స్ఫూర్తి ప్రధాత, స్వాతంత్రోద్యమం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు ఆయన చూపిన పోరాట పటిమ మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్బంగా ఏ సుదర్శన్ శివసేన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగౌట్ గణేష్ శివసేన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి .బొట్టు శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి వికాస్ మనోజ్ గోపాల్ పావని శ్రీ లత కవిత రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# 11మంది మునిసిపల్ కమిషనర్లకు పదోన్నతి.. జీవీఎంసీలో ముగ్గురుకి చాన్స్

అమరావతి, సెప్టెంబర్ 28:ఏపీ లో 11 మంది మునిసిపల్ కమిషనర్లకు పదోన్నతి లభించింది. జీవీఎంసీలో ముగ్గరికి చాన్స్ దక్కింది. పురపాలకశాఖలో పనిచేస్తున్న ఐదుగురు స్పెషల్ గ్రేడ్ మునిసిపల్ కమిషనర్లను, సెలక్షన్ గ్రేడ్ మునిసిపల్ కమిషనర్లుగా పదోన్నతి కల్పించారు. ఈ మేరకు జీఓఆర్ టి నంబర్ 661ను ప్రభుత్వం జారీ చేసింది. అలాగే ఆరుగురు ఫస్ట్ గ్రేడ్ మునిసిపల్ కమిషర్లను, స్పెషల్ గ్రేడ్ మునిసిపల్ కమిషనర్లుగా పదోన్నతి కల్పిస్తూ జీఓ ఆర్ టి నంబర్ 662 తో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులను జారీ చేసింది.

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ముగ్గురు మునిసిపల్ కమిషనర్లు పదోన్నతి పొందారు. అందులో స్పెషల్ గ్రేడ్ మునిసిపల్ కమిషనర్ హోదాలో కార్యదర్శిగా పనిచేస్తున్న పల్లి నల్లనయ్యను సెలక్షన్ గ్రేడ్ మునిసిపల్ కమిషనర్ గా పదోన్నతి పొందారు. కాగా, గ్రేటర్ కార్యదర్శి పోస్ట్ లోనే కొనసాగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఫస్ట్ గ్రేడ్ మునిసిపల్ కమిషనర్ హోదాలో జోనల్ కమిషనర్ గా పనిచేస్తున్న బొడ్డేపల్లి రాముని స్పెషల్ గ్రేడ్ మునిసిపల్ కమిషనర్ గా పదోన్నతి కల్పిస్తూ తిరిగి అదే స్థానంలో కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫస్ట్ గ్రేడ్ మునిసిపల్ కమిషనర్ హోదాలో డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న సీహెచ్ సత్యనారాయణను స్పెషల్ గ్రేడ్ మునిసిపల్ కమిషనర్ గా పదోన్నతి కల్పిస్తూ తిరిగి అదే స్థానంలో కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# గుజరాత్‌లోని ఛోటా ఉదేపూర్‌లోని బోడెలీలో 5,200 కోట్ల రూపాయలకుపైగా విలువకలిగిన ప్రాజెక్టులకు శంకుస్థాపన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న గుజరాత్ లోని ఛోటా ఉదేపుర్ లోని బోడెలీ లో 5,200 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన ప్రాజెక్టుల కు శంకుస్థాపన చేయడం తో పాటు వాటిని దేశ ప్రజల కు అంకితం ఇచ్చారు. వీటి లో 'మిశన్ స్కూల్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్' కార్యక్రమం లో భాగం గా 4,500 కోట్ల రూపాయల కు పైచిలుకు విలువ కలిగిన అనేక ప్రాజెక్టుల కు శంకుస్థాపన తో పాటు అంకితం ఇవ్వడం, అలాగే 'విద్య సమీక్ష కేంద్ర 2.0' కు మరియు ఇతర అభివృద్ధి పథకాల కు శంకుస్థాపన లు కలసి ఉన్నాయి.

సభ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ ప్రాంతం తో తనకు చాలా కాలం నుండి ఉన్న అనుబంధాన్ని గుర్తు కు తెచ్చుకొన్నారు. ఆయన ఈ రోజు న ప్రారంభం అయిన, లేదా శంకుస్థాపన జరిగిన ప్రాజెక్టు ల విషయం లో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఈ ప్రాంతం లో ఒక కార్యకర్త గా తాను వ్యవహరించిన రోజుల ను మరియు ఇక్కడి పల్లెల లో తాను వెచ్చించిన కాలాన్ని కూడా గుర్తు చేసుకొన్నారు. శ్రోతల లో తన కు పరిచయం ఉన్న పలువురిని చూసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం లో స్థితిగతుల గురించి మరియు ఆదివాసి సముదాయం యొక్క జీవన సరళి ని గురించి తనకు చాలా సన్నిహితమైనటువంటి ఎరుక ఉంది అని ఆయన అన్నారు. తాను అధికార బాధ్యతల ను స్వీకరించినప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పం చెప్పుకొన్నానని శ్రోతల కు ఆయన వెల్లడించారు. తన పదవీ కాలం లో ప్రారంభం అయిన అనేక పథకాల తాలూకు సకారాత్మక ప్రభావాన్ని గమనించినప్పుడు తనకు సంతృప్తి కలిగింది అని ఆయన చెప్పారు. జీవితం లో తొలిసారి గా బడి ని చూసిన చిన్నారులు ప్రస్తుతం ఉపాధ్యాయులు గా మరియు ఇంజినీర్ లుగా చక్కగా రాణిస్తున్నారని వారిని చూసి ఆయన సంతోషాన్ని వెలిబుచ్చారు.

పాఠశాల లు, రహదారులు, గృహ నిర్మాణం, నీటి లభ్యతల ను గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఇవి సమాజం లో పేద ప్రజల కు జీవనాన్ని హుందాతనం తో గడిపేందుకు మౌలికమైన అంశాలు అని చెప్తూ, ఇవి ఒక ఉద్యమం తరహా లో పాటు పడడానికి తన ప్రాధాన్యాలు గా ఉంటూ వచ్చాయి అని వివరించారు. దేశం లో పేదల కోసం నాలుగు కోట్ల కు పైగా గృహాల ను నిర్మించడం జరిగింది అని ఆయన తెలియ జేశారు. "మా దృష్టి లో పేదల కు గృహం అంటే అది కేవలం సంఖ్య కాదు, అది సమ్మానానికి గుర్తు" అని ఆయన అన్నారు. ఈ ఇళ్ళ రూపురేఖల ను గురించి నిర్ణయాన్ని తీసుకొనే పని ని లబ్ధిదారుల కే ఇవ్వడమైందని ఆయన అన్నారు. ఈ గృహాల లో చాలా వరకు ఆ ఇంటి లో నివాసం ఉండే కుటుంబం యొక్క మహిళ ల పేరిట ఉన్నాయన్న వాస్తవాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. అదే విధం గా ప్రతి ఒక్క కుటుంబం త్రాగే నీటి ని నల్లా ద్వారా అందుకొంటోంది, దీనితో మనుగడ సాగించడం సరళతరం అయింది అని ఆయన అన్నారు. జల్ జీవన్ మిషన్ లో భాగం గా పంపు ద్వారా నీటి ని సరఫరా చేయడం కోసం పది కోట్ల క్రొత్త వాటర్ కనెక్శన్ లను అందించడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రం లో పని చేస్తూ ఉండగా తాను సంపాదించుకొన్న అనుభవం జాతీయ స్థాయి లో సైతం తనకు సహాయాన్ని అందిస్తోంది అని ఆయన జన సముదాయం తో చెప్పారు. "మీరే నా గురువులు" అని ఆయన అన్నారు.

విద్య బోధన రంగాన్ని గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, నేటి ప్రాజెక్టు లు గుజరాత్ ను అగ్ర స్థానం లో నిలిపే దిశ లో వేసినటువంటి ఒక పెద్ద అడుగు గా ఉన్నాయి అని అభివర్ణించారు. దీనికి గాను ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్ యొక్క యావత్తు జట్టు కు అభినందనల ను ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు. "మిశన్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ మరియు విద్య సమీక్ష 2.0".. వీటి వల్ల పాఠశాల లో చదువుకోవడం అనే అంశం లో ఒక సకారాత్మకమైన ప్రభావం పడుతుంది అని ప్రధాన మంత్రి అన్నారు. విద్య సమీక్ష కేంద్రాల విషయం లో ప్రపంచ బ్యాంకు చెయర్ మన్ తో తాను జరిపిన సంభాషణల ను గురించి ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చుకొంటూ, భారతదేశం లో ప్రతి ఒక్క జిల్లా లో విద్య సమీక్ష కేంద్రాల ను ఏ ర్పాటు చేయాలని చెయర్ మన్ కోరారని, ఈ పవిత్రమైనటువంటి కార్యం లో సమర్థన ను అందించడానికి ప్రపంచ బ్యాంకు సిద్ధం గా ఉంది అని వెల్లడించారు. ఈ విధమైన కార్యక్రమం ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థుల కు వనరుల లేమి తో బాధపడుతున్న వారికి బోలెడంత ప్రయోజనం కలుగుతుందని ఆయన స్పష్టం చేశారు. "మేం ఆదివాసీ ప్రాంతాల యువత కు అవకాశాల ను కల్పిస్తూనే ప్రతిభ ను ప్రోత్సహించాలని లక్ష్యం గా పెట్టుకొన్నాం" అని ఆయన అన్నారు.

గడచిన రెండు దశాబ్దాల లో ప్రభుత్వం విద్య మరియు నైపుణ్యాల అభివృద్ధి పై శ్రద్ధ వహిస్తూ వచ్చింది అని ప్రధాన మంత్రి నొక్కి పలికారు. రెండు దశాబ్దాల కు పూర్వం, పాఠశాలల్లో మరియు కళాశాల ల్లో గురువుల కు కొరత మరియు ఇతర విద్యా సంబంధి సదుపాయాల కు లోటు ఉండేది అని ప్రధాన మంత్రి సూచనప్రాయం గా చెప్తూ ఈ కారణం గా పెద్ద సంఖ్య లో విద్యార్థులు బడి కి వెళ్లడాన్ని మధ్య లోనే మానివేసే వారు అని ఆయన అన్నారు. గుజరాత్ కు ముఖ్యమంత్రి పదవీ బాధ్యతల ను గా తాను చేపట్టిన కాలం లో రాష్ట్రం లోని ఆదివాసి ప్రాంతాల లో ఒక్క సైన్స్ స్కూల్ అయినా లేకపోవడం విచారకరం అని ఆయన అన్నారు. "ఈ స్థితి ని ప్రభుత్వం పూర్తి గా మార్చివేసింది" అని శ్రీ నరేంద్ర మోదీ చెప్పారు. గత ఇరవై సంవత్సరాల లో 2 లక్షల మంది ఉపాధ్యాయుల ను నియమించడమైంది. మరి, 1.25 లక్షల కు పైచిలుకు తరగతి గదుల ను నిర్మించడం జరిగింది అని ఆయన వెల్లడించారు. ఆదివాసి ప్రాంతాల లో రెండు దశాబ్దాల లో విజ్ఞానశాస్త్రం, వాణిజ్యశాస్త్రం లతో పాటు కళల కు సంబంధించిన సంస్థల నెట్ వర్క్ ఒకటి ఉనికి లోకి వచ్చింది అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదివాసి ప్రాంతాల లో ఇరవై అయిదు వేల తరగతి గదుల ను మరియు అయిదు క్రొత్త వైద్య కళాశాల లను నిర్మించింది అని ఆయన తెలిపారు. ఈ సందర్భం లో గోవింద్ గురు విశ్వవిద్యాలయాన్ని మరియు బిర్ సా ముండా విశ్వవిద్యాలయాన్ని గురించి ఆయన ఉదాహరణలు గా పేర్కొన్నారు. ఈ ప్రాంతాల లో అనేక నైపుణ్యాభివృద్ధి సంస్థ లు కూడా ఏర్పాటయ్యాయి అని ఆయన ప్రముఖం గా ప్రస్తావించారు.

నూతన జాతీయ విద్య విధానాన్ని గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, మాతృభాష లో విద్య బోధన అనేది ఆదివాసి విద్యార్థుల కు క్రొత్త అవకాశాల ను అందించడం తో పాటు వారిని సశక్తులు గా తీర్చిదిద్దుతుంది అని ఆయన అన్నారు. పద్నాలుగు వేల కు పైగా పిఎమ్ శ్రీ పాఠశాల లను గురించి మరియు ఏకలవ్య ఆవాసీయ విద్యాలయాల ను గురించి కూడా ఆయన ప్రస్తావించారు. పాఠశాల లు ఆదివాసి ప్రాంతాల లోని ప్రజల యొక్క జీవనం లో మార్పుల ను తీసుకు వస్తున్నాయని ఆయన అన్నారు. ఎస్ సి/ఎస్ టి ఉపకార వేతనాల తో విద్యార్థుల కు సహాయం అందుతోంది అని ఆయన అన్నారు. దేశం లో స్టార్ట్-అప్ ఇకోసిస్టమ్ లో ఆదివాసి యువత కు ప్రోత్సాహాన్ని అందించే ప్రయాస లు జరుగుతున్నాయి అని ప్రధాన మంత్రి వివరించారు. మారుమూల ప్రాంతాల పాఠశాల ల్లో ఏర్పాటు అవుతున్న అటల్ టింకరింగ్ లేబ్స్ ఆదివాసి విద్యార్థుల లో విజ్ఞానశాస్త్రం పట్ల ఆసక్తి ని రేకెత్తిస్తున్నాయి అని ఆయన అన్నారు.

వర్తమాన ప్రపంచం లో నైపుణ్యాల కు ఉన్న ప్రాముఖ్యాన్ని గురించి ప్రధాన మంత్రి నొక్కి పలుకుతూ కౌశల్ వికాస్ కేంద్రాల ను గురించి మరియు లక్షల కొద్దీ యువత కు కౌశల్ వికాస్ యోజన లో భాగం గా శిక్షణ ను ఇవ్వడం గురించి వివరించారు. ముద్ర యోజన లో భాగం గా అందిస్తున్న పూచీకత్తు అక్కరలేనటువంటి రుణాల ను గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రస్తావించి, అవి కోట్ల కొద్దీ తొలి తరం నవపారిశ్రామికుల ను తయారు చేస్తున్నాయి అన్నారు. అలాగే వన్ ధన్ కేంద్రాల తో రాష్ట్రం లో లక్షల కొద్దీ ఆదివాసులు ప్రయోజనాలను అందుకొంటున్నారు అని ఆయన అన్నారు. ఆదివాసి ఉత్పాదన లు మరియు హస్తకళ ఉత్పాదనల కోసం ప్రత్యేకం గా విక్రయ కేంద్రాల ను ఏర్పాటు చేయడాన్ని గురించి కూడా ఆయన ఈ సందర్భం లో ప్రస్తావించారు.

సెప్టెంబర్ 17వ తేదీ నాడు ప్రారంభం అయిన పిఎమ్ విశ్వకర్మ యోజన ను గురించి ప్రధాన మంత్రి తెలియజేశారు. క్షురకులు, దర్జీలు, ధోబీలు, కుమ్మరులు, కమ్మరులు, స్వర్ణకారులు, సుతారీ వృత్తిదారులు, పూలదండల ను అల్లే వారు, పాదరక్షల ను తయారు చేసే వారు, తాపీ మేస్త్రులు వంటి వారికి తక్కువ వడ్డీ రేటు కు రుణాలు, ఉపకరణాలు మరియు శిక్షణ అందుతాయి అని తెలియజేశారు. ఈ తరహా నేర్పుల ను మరియు సంప్రదాయాల ను సజీవం గా ఉంచాలి అనేదే ఈ ప్రయత్నం అని ఆయన అన్నారు. "ఈ పథకం లో భాగం గా రుణాన్ని అందుకోవడానికి ఎటువంటి పూచీకత్తుల ను సమర్పించవలసిన అవసరం ఉండదు. ఒకే ఒక్క పూచీకత్తు ఉంది, అది మోదీ" అని ఆయన అన్నారు.

దళితులు, వెనుకబడిన వర్గాల వారు మరియు ఆదివాసులు, ఇంకా ఆదరణ కు నోచుకోకుండా ఉండిపోయిన వర్గాల వారు.. వీరందరు ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ పథకాల అండతో ప్రస్తుతం అభివృద్ధి శిఖరాల ను అందుకొంటున్నారు అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నో దశాబ్దాల అనంతరం ఆదివాసుల గౌరవాని కి శ్రద్ధాంజలి ని ఘటించే అవకాశం లభించింది అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. భగవాన్ బిర్ సా ముండా యొక్క జయంతి ని ప్రస్తుతం జన్ జాతీయ గౌరవ్ దివస్ గా పాటించడం జరుగుతోంది అని ఆయన చెప్పారు. ఆదివాసి సముదాయాల కోసం బడ్జెటు ను ఇదివరకటి కాలం తో పోలిస్తే అయిదింతలు గా ప్రస్తుత ప్రభుత్వం పెంచింది అని కూడా ఆయన తెలియజేశారు.

నారీ శక్తి వందన్ అధినియమ్ పార్లమెంటు నూతన భవనం లో ఆమోదం లభించిన మొట్టమొదటి చట్టం గా ప్రసిద్ధం అయింది అని ప్రధాన మంత్రి అన్నారు. ఆదివాసీల ను మరియు మహిళల ను ఇంత కాలం పాటు వారి హక్కుల కు నోచుకోకుండా ఉంచవలసి వచ్చింది ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. "నేను ఛోటా ఉదేపుర్ సహా యావత్తు ఆదివాసి ప్రాంతం లోని మాతృమూర్తుల కు మరియు సోదరీమణుల కు ఒక మాట చెప్పడానికి వచ్చాను.. అది ఏమిటి అంటే మీ యొక్క ఈ పుత్రుడు మీ హక్కుల ను మీకు దక్కేటట్లు గా చూడడానికి వచ్చాడు అనేదే" అని ఆయన అన్నారు.

మహిళలు అందరికి ఇప్పుడు పార్లమెంటు లో మరియు అసెంబ్లీ లో పాలుపంచుకొనేందుకు మార్గాలు తెరచుకొన్నాయి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ఎస్ సి మరియు ఎస్ టి సముదాయాల కు చెందిన వారికి రాజ్యాంగం రిజర్వేశన్ లను కల్పిస్తోంది అని కూడా ఆయన ప్రస్తావించారు. క్రొత్త చట్టం లో ఎస్ సి /ఎస్ టి కేటగిరీల కు చెందిన మహిళల కు రిజర్వేశన్ సంబంధి ఏర్పాటు సైతం ఉంది అని ప్రధాన మంత్రి తెలిపారు. ఈ చట్టం అమలు లోకి వస్తున్నట్లుగా తెలిపే పత్రాల మీద భారతదేశం యొక్క తొలి ఆదివాసి మహిళ రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ గారు సంతకం చేయడం మంచి ఘటన అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు.

అమృత కాలం యొక్క సంకల్పాలు నెరువేరుతాయన్న విశ్వాసాన్ని ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగింపు లో వ్యక్తం చేశారు; ఎందుకంటే వాటి ఆరంభమే ఎంతో గొప్ప గా ఉంది కాబట్టి అని ఆయన అన్నారు.

ఈ సందర్భం లో గుజరాత్ గవర్నరు శ్రీ ఆచార్య దేవ్ వ్రత్, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్, పార్లమెంటు సభ్యుడు శ్రీ సి.ఆర్. పాటిల్ లతో పాటు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు సహా ఇతర ప్రముఖులు కూడా హాజరయ్యారు.

ప్రధాన మంత్రి 4,500 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన అనేక ప్రాజెక్టుల ను 'మిశన్ స్కూల్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్' కార్యక్రమం లో భాగం గా దేశ ప్రజల కు అంకితం చేయడం తో పాటు శంకుస్థాపన కూడా చేయడం తో గుజరాత్ రాష్ట్రం అంతటా పాఠశాల ల సంబంధి మౌలిక సదుపాయాల కు భారీ స్థాయి లో ప్రోత్సాహం లభించనుంది. ప్రధాన మంత్రి గుజరాత్ లో పాఠశాలల్లో నిర్మాణం పూర్తి అయినటువంటి వేల కొద్దీ క్రొత్త తరగతి గదుల ను, స్మార్ట్ క్లాస్ రూమ్స్ ను, కంప్యూటర్ లేబ్స్ ను, ఎస్ టిఇఎమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ మరియు మేథమెటిక్స్) లేబ్స్ ను, ఇంకా ఇతర మౌలిక సదుపాయాల ను దేశ ప్రజల కు అంకితం చేశారు. ఆయన ఈ మిశన్ లో భాగం గా గుజరాత్ లో పలు ప్రాంతాల లో వేల కొద్దీ తరగతి గదుల మెరుగుదల పనుల కు మరియు ఉన్నతీకరణ పనుల కు శంకుస్థాపన కూడా చేశారు.

ప్రధాన మంత్రి 'విద్య సమీక్ష కేంద్ర 2.0' ప్రాజెక్టు కు కూడా శంకుస్థాపన చేశారు. ఈ పథకాన్ని గుజరాత్ లో పాఠశాల ల నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థులు విద్య ను నేర్చుకొనేందుకు సంబంధించిన పరిణామాల లో మెరుగుదల కు పూచీ పడిన 'విద్య సమీక్ష కేంద్ర' పథకం యొక్క సాఫల్యాన్ని గమనించి మరీ రూపొందించడం జరుగుతుంది. 'విద్య సమీక్ష కేంద్ర 2.0' తో గుజరాత్ లో అన్ని జిల్లాల లో మరియు బ్లాకుల లో విద్య సమీక్ష కేంద్రాల ను స్థాపించడం జరుగుతుంది.

కార్యక్రమం లో భాగం గా, వడోదర జిల్లా సినోర్ తాలూకా లో నర్మద నది మీదుగా నిర్మాణం పూర్తి అయిన 'వడోదర దాభోయి-సినోర్-మాల్ సర్-ఆసా రోడ్' పేరు గల ఒక క్రొత్త వంతెన సహా అనేక అభివృద్ధి పథకాల ను ప్రధాన మంత్రి దేశ ప్రజల కు అంకితం చేశారు. ఈ అభివృద్ధి పథకాల లో చాబ్ తలావ్ రీ-డెవలప్ మెంట్ ప్రాజెక్టు, దాహోద్ లో నీటి సరఫరా పథకం, ఆర్థికం గా బలహీన వర్గాల వారి కోసం వడోదర లో క్రొత్త గా నిర్మించినటువంటి సుమారు 400 ఇళ్ళు , యావత్తు గుజరాత్ లోని 7,500 గ్రామాల లో పల్లె ప్రాంత వై-ఫై ప్రాజెక్టు; అలాగే, దాహోద్ లో నూతనం గా నిర్మాణం జరిగిన జవాహర్ నవోదయ విద్యాలయ లు కూడా ఉన్నాయి.

ప్రధాన మంత్రి శంకుస్థాపన చేసిన పథకాల లో – ఛోటా ఉదేపుర్ లో నీటి సరఫరా పథకం; పంచ్ మహల్ లోని గోధ్ రా లో ఒక ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి ; దాహోద్ లో కేంద్ర ప్రభుత్వం యొక్క బ్రాడ్ కాస్టింగ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఎండ్ నెట్ వర్క్ డెవలప్ మెంట్ (బిఐఎన్ డి) పథకం లో భాగం గా నిర్మించేటటువంటి ఎఫ్ ఎమ్ రేడియో స్టుడియో – ఉన్నాయి.

# ఇండియాగేట్ వద్ద క్యాండిల్ ర్యాలీ.. చంద్రబాబు కోసం టీడీపీ నిరసన



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:రోజు కోరీతిలో నిరనస ప్రదర్శనలు చేపడుతున్న తెలుగుదేశం యువనేత అడారి కిషోర్ కుమార్ బుధవారం ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ గత కొద్దిరోజులుగా వివిధ రూపాల్లో ప్రదర్శనలు చేపడుతున్న ఆయన మంగళవారం ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో మోకాళ్లపై నడిచి నిరసన తెలిపారు. ఇండియాగేట్ క్యాండిల్ ర్యాలీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు.ప్రతిపక్షాలు నోరు విప్పి ఆవేదన చెప్పుకునే అవకాశం కూడా లేదన్నారు. అందరినీ హౌజ్ అరెస్ట్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ ఆంక్షలు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎమర్జెన్సీ సమయంలోనూ పరిస్థితి ఇంత దారుణంగా లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర గవర్నర్ సైతం ఎందుకు స్పందించడం లేదో తెలియదన్నారు. అందుకే ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ పెద్దలు, రాజ్యాంగ సంస్థలను కలిసి ఫిర్యాదు చేస్తున్నానని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రపతితో పాటు ప్రధాన మంత్రి, హోంమంత్రి, జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

# నడకదారిలో అండర్ పాస్, ఓవర్ పాస్‌ల ఏర్పాటు మంచిదే: వైల్డ్ లైఫ్ నిపుణుల సూచన

తిరుపతి, సెప్టెంబర్ 28: తిరుమల నడకదారిలో వన్య మృగాల బెడద నేపథ్యంలో అండర్ పాస్, ఓవర్ పాస్ లతో పాటు ఫెన్సింగ్ నిర్మించే ఆలోచన మంచిదేనని వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఐఐ)కి చెందిన ముగ్గురు సభ్యుల నిపుణుల బృందం సూచించింది. ఆ బృందం సభ్యులు ఈరోజు సాయంత్రం అలిపిరి ఫుట్‌పాత్ మార్గాన్ని పరిశీలించారు. కాలినడకన అలిపిరి నుండి నరసింహ స్వామి దేవాలయం వరకు వారి క్షేత్ర పరిశీలన కొనసాగింది.

ముఖ్యంగా ఆరు చిరుతలు పట్టుబడిన ప్రాంతాలను, చిన్నారులు కౌశిక్, లక్షితలపై జంతువుల దాడి జరిగిన రెండు ప్రదేశాలను వారు పరిశీలించారు. నడకదారి స్థితిగతులను, ఫెన్సింగ్, అండర్ పాస్‌లు, ఓవర్ పాస్‌ల వంటి శాశ్వత చర్యలకు ఉన్న అవకాశాలను కూడా అధ్యయనం చేశారు. ఇటీవలికాలంలో టి టి డి, అటవీ శాఖ తీసుకున్న స్వల్పకాలిక చర్యలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆ బృందం లో డబ్ల్యుఐఐ శాస్త్రవేత్త డాక్టర్వా రమేష్ తో పాటు డాక్టర్. అశుతోష్ సింగ్, మరియు . ప్రశాంత్ మహాజన్ ఉన్నారు. ఆ బృందం వెంట ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిఎఫ్ నాగేశ్వరరావు, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది రాష్ట్రాలలోని 981 గ్రామాలకు నీటి సౌకర్యం అందిస్తున్న ప్రభుత్వ రంగంలోని బొగ్గు సంస్థలు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగంలో నడుస్తున్న బొగ్గు సంస్థలు జల వనరులను తమ అవసరాలకు మాత్రమే కాకుండా ప్రజలకు అవసరమైన తాగు, సాగు నీరు సరఫరా చేస్తున్నాయి. బొగ్గు ఉత్పత్తి సంస్థలు అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల తొమ్మిది రాష్ట్రాల్లో 981 గ్రామాలకు చెందిన 17.7 లక్షల మంది ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న బొగ్గు ఉత్పత్తి సంస్థలు దాదాపు 8130 లక్షల క్యూబిక్ మీటర్ల గని నీటిని విడుదల చేశాయి. మొత్తం విడుదల అవుతున్న నీరులో 46% గృహ, నీటిపారుదల అవసరాల కోసం, 49% అంతర్గత గృహ,పారిశ్రామిక అవసరాల కోసం మిగిలిన 6% నీరును భూగర్భ జలాల రీఛార్జ్ కార్యక్రమాల కోసం కేటాయించారు. గనిలో ఉపయోగించిన నీరు తాగడానికి, వ్యవసాయ కార్యక్రమాల కోసం వినియోగించడానికి అనువుగా వివిధ విధానాల ద్వారా శుద్ధి చేస్తున్నారు. ఏడాది పొడవునా ప్రజలకు సురక్షితమైన,స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయడానికి అనేక చర్యలు అమలు జరుగుతున్నాయి.

బొగ్గు గనుల కార్యకలాపాల సమయంలో గని సంప్‌లలో గణనీయమైన పరిమాణంలో నీరు చేరుతుంది.భూమి పొరల నుంచి వచ్చిన నీటిని నిల్వ చేయడమే కాకుండా పరిసర పరీవాహక ప్రాంతం ఉపరితల ప్రవాహ నీరు కూడా వీటిలో చేరుతుంది. గని సంపులు నీటి సేకరణ, భూగర్భ జలాల రీఛార్జ్ వ్యవస్థలుగా సమర్థవంతంగా పనిచేస్తాయి. నిల్వ అయిన గని నీరు గృహ, త్రాగునీటి సరఫరా, వ్యవసాయ కార్యక్రమాలు, భూగర్భ జలాల పునరుద్ధరణ, ధూళి ఎగిసి పడకుండా చేయడానికి ఉపయోగపడుతుంది. భారీ యంత్రాలు కడగడం వంటి అనేక పారిశ్రామిక అవసరాలకు కూడా నీరు ఉపయోగపడుతుంది.

పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ్ బర్ధమాన్ జిల్లాలో ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్‌కు చెందిన నింగా బొగ్గు గనిలో గంటకు 5000 లీటర్ల సామర్థ్యంతో పనిచేసే అత్యాధునిక రివర్స్ ఆస్మాసిస్ (ఖీూ) ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటయింది. బొగ్గు గని నుంచి వెలువడే నీటిని ఈ ప్లాంట్ శుద్ధి చేస్తుంది,. శుద్ధి చేసిన నీటిని సమీపంలోని గ్రామాలు, కాలనీలకు తాగునీరు, గృహ అవసరాల కోసం సరఫరా చేస్తున్నారు. రివర్స్ ఆస్మాసిస్ ప్లాంట్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నీటి నుండి మలినాలు,వ్యర్థాలను పూర్తిగా తొలగిస్తుంది, వ్యర్థాలతో నిండిన నీటిని కాకుండా స్వచ్ఛమైన నీరు మాత్రమే ప్లాంట్ ద్వారా విడుదల అవుతుంది. ఈ విధానం వల్ల శుద్ధి చేసిన నీరు ప్రజల అవసరాలను తీరుస్తుంది.

మధ్యప్రదేశ్‌లోని షాహ్‌దోల్ , అనుప్పూర్ జిల్లాలలో ఉన్న దామిని, ఖైరాహా, రాజేంద్ర, నవ్‌గావ్ భూగర్భ గనుల నుండి భూగర్భ జలాలు సరాఫా నదిలోకి విడుదల చేస్తున్నారు. నదిలోకి విడుదల చేసే ముందు గని నుంచి వెలువడిన నీటిని సరాఫా ఆనకట్ట వద్ద దశల వారీ వడపోత ప్రక్రియల ద్వారా శుద్ధి చేస్తున్నారు. శుద్ధి చేసిన నీటిని గనుల పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ అవసరాలకు ఉపయోగిస్తున్నారు. . అదనంగా, తొమ్మిది లక్షల లీటర్ల సర్థాల సామర్థ్యంతో రెండు ఫిల్ట్రేషన్ ప్లాంట్లు కూడా ఏర్పాటు అయ్యాయి. ఈ కార్యక్రమాల వల్ల పొరుగు గ్రామాలైన ఖన్నాత్, చిర్హితిలో 5000 మంది నివాసితులకు ప్రయోజనం చేకూరుతుంది.

ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థలు బాధ్యతాయుతమైన , స్థిరమైన మైనింగ్ పద్ధతులు అమలు చేస్తున్నాయి.గనిలో ఉపయోగించిన నీటిని శుద్ధి చేసి ప్రజల తాగు నీటి అవసరాలు తీర్చిడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు సంస్థలు కృషి చేస్తున్నాయి.

# ఏవోబీలో ఘోర రోడ్డు ప్రమాదం.. బైక్ బోల్తాపడి ముగ్గురు మృతి



అమరావతి, సెప్టెంబర్ 28:ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో ఇవ్వాల రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నారాయణపట్నం వద్ద లోయలో బైక్ బోల్తాపడి ముగ్గురు యువకులు అక్కడికక్కడే చనిపోయారు. మృతులు పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం విజయరాంపురం గ్రామానికి చెందిన జయరాజు, బాలరాజు, శివగా స్థానికులు గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

# కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, జీపీఎస్ బిల్లులకు గ్రీన్ సిగ్నల్



అమరావతి, సెప్టెంబర్ 28:ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు కాంట్రాక్ట ఉద్యోగులను క్రమబద్ధీకరించే బిల్లుకు ఆమోదముద్ర వేసింది.. అనంతరం జీపీఎస్ బిల్లును ఏపీ ప్రభుత్వం బుధవారంనాడు ప్రవేశ పెట్టింది. ఏపీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.జీపీఎస్ అమలు చేయడం ద్వారా రాష్ట్ర ఖజానాపై రూ. 2500 కోట్ల భారం పడే అవకాశం ఉందని మంత్రి చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తున్నారన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపిందన్నారు. 2014 నుండి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నామని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఆశా వర్కర్ల జీతాలను రూ. 10 వేలకు పెంచిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న సీపీఎస్ ను రద్దు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సీపీఎస్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. సీపీఎస్ కు బదులుగా జీపీఎస్ ను తీసుకు వస్తామని ఏపీ ప్రభుత్వం ప్రకటించంది. దానికి అనుగుణంగానే అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టామన్నారు..

# రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి..

హైదరాబాద్, సెప్టెంబర్ 28: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతిచెందిన సంఘటన గురువారం తెల్లవారుజామున 4గంటలకు నగరంలోని మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై బోయిన్ పల్లి నుండి రాణిగంజ్ వైపు వెళ్లుతుండగా మార్గమద్యం ఎంజీ రోడ్డులోని ఆజాం హోటల్ ఎదురుగా సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# నేషనల్ ఫోరం సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు నెర్లి గురుదేవ్‌జీకి ఘన సన్మానం



రాజేంద్రనగర్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హెల్త్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యం లో నేషనల్ ఫోరం సోషల్ జస్టిన్ జాతీయ అధ్యక్షులు న్యూఢిల్లీ కి చెందిన నెర్లి గురుదేవ్ జి ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నెర్లి గురుదేవ్ జి మాట్లాడుతూ విద్య వైద్యం ఆరోగ్యం సామాజిక న్యాయ మొదలగు రంగాలలో చైర్మన్ ఫౌండర్ హేళ టాటామని చారిటబుల్ ట్రస్ట్ ద్వార కాకుమాను జ్యోతి చేస్తున్న సెవలను కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్లో మహిళా బిల్లు పెట్టడం యావత్ మహిళా జాతీయ అభ్యున్నతి కోసమే కాకుండా రాజకీయ ఆర్థిక సామాజిక వైద్య విజ్ఞానం మనకు రంగాలలో మహిళలు ముందుకు వెల్లడానికికి దోహదపడగాలదన్నారు. భారత రాష్ట్రపతిని ద్రౌపది సర్వ సైన్యాధికారిగా భారత దేశ కీర్తి ప్రతిష్టలను భారత కీర్తి ప్రతిష్టలను చాటుటకు ఒక మహిళ ముఖ్యంగా ఆదివాసి సమాజం నుంచి నియమింపడం యావత్ మహిళా మానులకు సంతోషం కరమన్నారు.

# రామగిరి ఖిల్లా యాత్రకు సిరిసిల్ల కవులు



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 28: సాహితీగౌతమి ఆధ్వర్యంలో తలపెట్టిన " రామగిరి సాహితీ స్నేహయాత్ర-3" కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి 150మంది కవులు తరలగా సిరిసిల్ల నుండి రెండు టీంలుగా 20 మంది కవులు వెళ్లారు. ఈ సందర్భంగా కవుల సమూహ నాయకులు డా.వాసరవేణి పరశు రాం, డా.జనపాల శంకరయ్యలు మాట్లాడుతూ కవుల యాత్రద్వారా చరిత్ర సంస్కృతులు వెలుగులోకి రావడం తోపాటు పుస్తకాలుగా రాయబడుతాయనీ, చారిత్రక ప్రదేశాలుగా గుర్తించబడుతాయనీ, విజ్ఞాన వికాసాలు కలుగుతాయని అన్నారు. భవిష్యత్తులో రాజన్న సిరిసిల్ల జిల్లాలో చారిత్రక ప్రదేశాలకు కవులయాత్ర పెడుతామనీ తెలిపారు. రామగిరిఖిల్లా పెద్దపల్లి జిల్లాలో ఉందనీ ముప్ప భూపాలుడు పాలించాడనీ ,ఇతని ఆస్థానంలో తొలి తెలుగు సంకలనకర్త మడికి సింగన ఉన్నాడనీ ,200 ల వనమూలికలతో నిలయంగా ఉన్న ప్రాంతమనీ యాత్రకు రావడం సంతోషంగా ఉందన్నారు. రామగిరి ఖిల్లా పైవరకు రోడ్డు నిర్మాణంచేస్తే యాత్రికులకు ఇబ్బందులుండవనీ ప్రభుత్వం పర్యాటకేంద్రంగా తీర్చిదిద్దాలనీ అన్నారు. ఈకవిస్నేహయాత్రలో పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, నంది శ్రీనివాస్, అనిల్ కుమార్, సిరిసిల్ల కవులు డా.వాసరవేణి పరశురాం, డా.జనపాల శంకరయ్య, వడ్నాల వెంకటేష్, ఎమ్.నారాయణ,భాగ్యలక్ష్మి, దుంపెన రమేశ్,ఇమ్మడోజు మహేందర్, గూడూరి బాలరాజు, సింగిరెడ్డి రాజిరెడ్డి, గుండెల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం కొత్త కూటమి

## -కాషాయ పార్టీతో మళ్లీ కలిసేది లేదని స్పష్టం చేసిన ఏఐఏడీఎంకే

చెన్నై సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం కొత్త కూటమి ఏర్పాటు చేస్తామని కాషాయ పార్టీతో మళ్లీ కలిసేది లేదని ఏఐఏడీఎంకే స్పష్టం చేసింది. బీజేపీతో సంబంధాలను తెగదెంపులు చేసుకుని ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చినట్టు ఏఐఏడీఎంకే ఇటీవల ప్రకటించింది. అయితే ఏఐఏడీఎంకే, బీజేపీ తోడుదొంగలని పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఈ పార్టీలు మళ్లీ కలుస్తాయని తమిళనాడు సీఎం స్టాలిన్, డీఎంకే మంత్రి ఉదయనిధి స్టాలిన్‌లు పేర్కొన్న నేపధ్యంలో బీజేపీతో ముున్ముందు కలిసేది లేదని ఏఐఏడీఎంకే తేల్చిచెప్పింది. బీజేపీ రాష్ట్ర శాఖ చీఫ్ కే అన్నామలైని ఆ పదవి నుంచి తొలగించాలని తమ పార్టీ కోరలేదని ఏఐఏడీఎంకే సీనియర్ నేత కేపీ మునుస్వామి తెలిపారు. కృష్ణగిరిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏఐఏడీఎంకే మరో పార్టీ రాష్ట్ర శాఖ చీఫ్‌ను తొలగించాలని ఎన్నడూ కోరదని పేర్కొన్నారు. తమ పార్టీ అలాంటి పొరపాటు చేయబోదని అన్నారు. తాము తిరిగి ఎన్డీయే గూటికి చేరతామని, ఇదంతా డ్రామా అని స్టాలిన్ ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ప్రచారం చేస్తున్నారని ఇది వారిలో భయాన్ని వెల్లడిస్తోందని చెప్పారు. తాము ఎన్డీయేలో చేరేది లేదని, కే పళనిస్వామి నేతృత్వంలో నూతన కూటమి ఏర్పాటు చేస్తామని మునుస్వామి తెలిపారు.

# 'సమ్మిట్ ఆఫ్ సక్సెస్ పెవిలియన్' సైన్స్ సిటీ ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు అహ్మదాబాద్‌లోని సైన్స్ సిటీలో వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 20 ఏళ్ల వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 20 సంవత్సరాల క్రితం 2003 సెప్టెంబర్ 28న అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ప్రారంభమైంది. కాలక్రమేణా, ఇది ఒక గ్లోబల్ ఈవెంట్‌గా రూపాంతరం చెందింది, భారతదేశంలోని ప్రధాన వ్యాపార శిఖరాగ్ర సమావేశాలలో ఒకటిగా హోదాను పొందింది.

ఈ సందర్భంగా పరిశ్రమల దిగ్గజాలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

వెల్స్ పన్ చైర్మన్ శ్రీ బికె గోయెంకా వైబ్రెంట్ గుజరాత్ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ ఇది నిజమైన ప్రపంచ ఈవెంట్‌గా మారిందని అన్నారు. పెట్టుబడి ప్రోత్సాహమే ధ్యేయంగా ఉన్న నాటి ముఖ్యమంత్రి అయిన ప్రస్తుత ప్రధాని దార్శనికతను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇటీవలే భూకంపం వల్ల దెబ్బతిన్న కచ్ ప్రాంతంలో విస్తరించాలని శ్రీ మోదీ తనకు మొదటి వైబ్రెంట్ గుజరాత్ సమయంలో ఇచ్చిన సలహాను, అప్పట్లో ఎదురైన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ప్రధాన మంత్రి సలహా తమకు చారిత్రాత్మకమైనదని, పూర్తి సహాయ సహకారాలతో చాలా తక్కువ సమయంలో ఉత్పత్తిని ప్రారంభించగలిగామని గోయెంకా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుత కచ్, ఒకప్పుడు కేవలం ఎడారి ప్రాంతం కాకుండా అందని ద్రాక్ష వంటిదని, త్వరలో ఈ ప్రాంతం ప్రపంచానికి గ్రీన్ హైడ్రోజన్ కేంద్రంగా మారుతుందని అన్నారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభం మధ్య 2009లో ప్రధానమంత్రి ఆశావాదాన్ని కూడా ఆయన గుర్తు చేసుకున్నారు. వైబ్రెంట్ గుజరాత్ ఆ సంవత్సరం కూడా గొప్ప విజయాన్ని సాధించింది. రాష్ట్రంలో 70 శాతానికి పైగా అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయని చెప్పారు.

వైబ్రెంట్ గుజరాత్ 20వ వార్షికోత్సవం సందర్భంగా గుజరాత్ ప్రభుత్వానికి జెట్రో (దక్షిణాసియా) చీఫ్ డైరెక్టర్ జనరల్ తకాషి సుజుకీ అభినందనలు తెలుపుతూ, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి జపాన్ అతిపెద్ద సహకారాన్ని అందించిందని అన్నారు. 2009 నుండి గుజరాత్‌తో జెట్రో భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, సుజుకి గుజరాత్‌తో సాంస్కృతిక, వ్యాపార సంబంధాలు కాలక్రమేణా మరింతగా పెరిగాయని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మార్గదర్శకత్వం కారణంగా జెట్రో తన ప్రాజెక్ట్ కార్యాలయాన్ని 2013లో అహ్మదాబాద్‌లో ప్రారంభించిందని చెప్పారు. పెట్టుబడులను ప్రోత్సహించిన భారతదేశ కేంద్రీకృత టౌన్‌షిప్‌లను కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. గుజరాత్‌లోని ప్రాజెక్ట్ ఆఫీన్ 2018లో ప్రాంతీయ కార్యాలయాన్నీ అప్‌గ్రేడ్ చేశామని పేర్కొన్నారు. గుజరాత్ దాదాపు 360 జపాన్ కంపెనీలు, ఫ్యాక్టరీలకు నిలయంగా ఉందని సుజుకి తెలియజేశారు. భారతదేశంలో సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధనం, ఔషధ రంగాల వంటి భవిష్యత్ వ్యాపార రంగాల్లోకి ప్రవేశించడం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. తదుపరి వైబ్రెంట్ గుజరాత్‌లో సెమీకండక్టర్ ఎలక్ట్రానిక్స్‌పై దృష్టి సారించే జపాన్ వ్యాపార ప్రతినిధి బృందాన్ని ఆహ్వానించడం గురించి తెలియజేశారు. భారతదేశాన్ని పెట్టుబడులకు కావాల్సిన ప్రదేశంగా మార్చడంలో మార్గనిర్దేశం చేసినందుకు ప్రధాని మోదీకి సుజుకీ కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శ్రీ లక్ష్మీ మిట్టల్ మాట్లాడుతూ వైబ్రెంట్ గుజరాత్ ప్రారంభించిన ట్రెండ్ ఇతర రాష్ట్రాల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలకు అవకాశం కలిపిస్తుందని, భారతదేశాన్ని ప్రపంచ పెట్టుబడిదారులకు అనుకూలమైన గమ్యస్థానంగా మార్చిందని అన్నారు. ఇందుకు ప్రధానమంత్రి దార్శనికత, సమర్థతలే కారణమని కొనియాడారు. ప్రధాన మంత్రి సారథ్యంలో గ్లోబల్ ఏకాభిప్రాయ నిర్మాతగా అవతరించిన జి20కి ఆయన అభినందించారు. ప్రముఖ పారిశ్రామిక రాష్ట్రంగా గుజరాత్ స్థితిని, ప్రపంచ పోటీతత్వాన్ని ప్రభావవంతమైన మార్గంలో ఎలా ప్రదర్శిస్తుందో శ్రీ మిట్టల్ నొక్కిచెప్పారు. రాష్ట్రంలోని ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టుల గురించి ఆయన వివరించారు

సభను ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ, ఇరవై ఏళ్ల క్రితం నాటిన విత్తనాలు అద్భుతమైన, వైవిధ్యమైన వైబ్రెంట్ గుజరాత్ రూపాన్ని సంతరించుకున్నాయని వ్యాఖ్యానించారు. వైబ్రెంట్ గుజరాత్ సమ్మిట్ 20వ వార్షికోత్సవ వేడుకల్లో పాలుపంచుకుంటున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వైబ్రెంట్ గుజరాత్ అనేది రాష్ట్రానికి బ్రాండింగ్ వరకే కాదని, బంధాన్ని బలోపేతం చేసే సందర్భమని పునరుద్ఘాటించిన ప్రధాని, ఈ శిఖరాగ్ర సమావేశం తనతో ముడిపడి ఉన్న దృఢమైన బంధానికి, రాష్ట్రంలోని 7 కోట్ల మంది ప్రజల సామర్థ్యాలకు ప్రతీక అని ఉద్ఘాటించారు. "ఈ బంధం ప్రజలకు నాపై ఉన్న అపారమైన ప్రేమపై ఆధారపడి ఉంది'' అని ఆయన చెప్పారు.

2001 భూకంపం తర్వాత గుజరాత్ పరిస్థితిని ఊహించడం కష్టమని అన్నారు. భూకంపం రాకముందే గుజరాత్‌లో సుదీర్ఘ కరువు నెలకొంది. మాధవ్‌పురా మర్కంటైల్ కోఆపరేటివ్ బ్యాంక్ పతనంతో ఇతర సహకార బ్యాంకుల్లో కూడా చైన్ రియాక్షన్‌కు దారితీసింది. ఆ సమయంలో ప్రభుత్వంలో తాను కొత్త పాత్రలో ఉన్నానని, ఇది తనకు కొత్త అనుభవమని శ్రీ మోదీ గుర్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో, హృదయ విదారకమైన గోద్రా ఘటన నేపథ్యంలో గుజరాత్‌లో హింస చెలరేగింది. ముఖ్యమంత్రిగా తనకు అనుభవం లేకపోయినా గుజరాత్‌పై, అక్కడి ప్రజలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని శ్రీ మోదీ అన్నారు. గుజరాత్ పరువు తీసేందుకు కుట్ర జరుగుతోందని, ఆ నాటి ఎజెండాతో నడిచే సంక్షోభ కారకులను ఆయన గుర్తు చేసుకున్నారు.

''పరిస్థితులు ఎలాగైనా గుజరాత్‌ను ఈ పరిస్థితి నుంచి గట్టెక్కిస్తానని నేను ప్రతిన బూనాను. మేము పునర్నిర్మాణం గురించి మాత్రమే ఆలోచించడం లేదు, దాని భవిష్యత్తు కోసం కూడా ప్రణాళికలు వేస్తున్నాము. వైబ్రెంట్ గుజరాత్ సమ్మిట్‌ను దీనికి ప్రధాన మాధ్యమంగా మార్చాము", అని ప్రధాన మంత్రి అన్నారు. వైబ్రెంట్ గుజరాత్ రాష్ట్ర స్ఫూర్తిని పెంపొందించడానికి, ప్రపంచంతో మరింత దగ్గరవడానికి ఒక మాధ్యమంగా మారిందని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాధికారం, దృష్టి కేంద్రీకరించే విధానాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ శిఖరాగ్ర సమావేశం ఒక మాధ్యమంగా మారిందని, అదే సమయంలో దేశంలోని పరిశ్రమ సామర్థ్యాన్ని కూడా తెరపైకి తెచ్చిందని ఆయన నొక్కి చెప్పారు. అనేక రంగాలలో లెక్కలేనన్ని అవకాశాలను అందించడానికి, దేశంలోని ప్రతిభను ప్రదర్శించడానికి, దేశం పవిత్రత, వైభవం, సాంస్కృతిక సంప్రదాయాలను ప్రముఖంగా ఆకర్షణీయంగా చేసేలా, వైబ్రెంట్ గుజరాత్ సమర్ధవంతంగా ఉపయోగం అయిందని ఆయన అన్నారు. సమ్మిట్ నిర్వహణ సమయం గురించి ప్రస్తావిస్తూ, నవరాత్రి, గర్బా సందడి సమయంలో వైబ్రెంట్ గుజరాత్ నిర్వహించడం వల్ల రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఒక పండుగగా మారిందని ప్రధాని పేర్కొన్నారు.

గుజరాత్ పట్ల అప్పటి కేంద్ర ప్రభుత్వం చూపిన ఉదాసీనతను ప్రధాని గుర్తు చేసుకున్నారు. 'గుజరాత్ అభివృద్ధి ద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది' అని ఆయన చెప్పినప్పటికీ, గుజరాత్ అభివృద్ధి రాజకీయ పార్శ్వం నుండి చూసారని, బెదిరింపులకు పాల్పడినా గుజరాత్‌నే విదేశీ ఇన్వెస్టర్లు ఎంచుకున్నారు. ప్రత్యేక ప్రోత్సాహకం లేనప్పటికీ ఇది జరిగింది. సుపరిపాలన, న్యాయమైన, విధాన ఆధారిత పాలన, వృద్ధి, పారదర్శకతతో సమానమైన వ్యవస్థ ప్రధాన ఆకర్షణ అని ఆయన అన్నారు.

2009లో వైబ్రెంట్ గుజరాత్ ఎడిషన్ ప్రపంచం మొత్తం ఆర్థిక మాంద్యంలో కూరుకు పోతున్నప్పుడు ప్రధాని గుర్తు చేసుకుంటూ, అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తాను ముందు కెళ్లి కార్యక్రమాన్ని నిర్వహించానని ఉద్ఘాటించారు. ఫలితంగా, 2009 వైబ్రెంట్ గుజరాత్ సమ్మిట్ సందర్భంగా గుజరాత్ విజయానికి కొత్త అధ్యాయం లిఖించబడిందని ప్రధాని నొక్కిచెప్పారు.

సమ్మిట్ విజయానికి ప్రస్థానాన్ని ప్రధాని వివరించారు. 2003 ఎడిషన్ కేవలం కొన్ని వందల మందిని మాత్రమే ఆకర్షించింది; ఈరోజు 40000 మందికి పైగా ప్రతినిధులు, 135 దేశాల నుంచి సమ్మిట్‌లో పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు. ఎగ్జిబిటర్ల సంఖ్య కూడా 2003లో 30 మంది నుండి నేడు 2000కి పైగా పెరిగింది.

వైబ్రెంట్ గుజరాత్ విజయానికి ప్రధాన అంశాలు ఆలోచన, భావన మరియు అమలు అని ప్రధాన మంత్రి అన్నారు. వైబ్రెంట్ గుజరాత్ వెనుక ఉన్న ఆలోచన, భావనల ధైర్యాన్ని ఆయన నొక్కిచెప్పారు. ఇతర రాష్ట్రాల్లో దీనిని అనుసరించారని చెప్పారు.

"ఆలోచన ఎంత గొప్పదైనా, వ్యవస్థను సమీకరించడం, ఫలితాలను అందించడం వారికి అత్యవసరం", అటువంటి స్థాయి సంస్థకు తీవ్రమైన ప్రణాళిక, సామర్థ్య పెంపుదలలో పెట్టుబడులు, ఖచ్చితమైన పర్యవేక్షణ, అంకితభావం అవసరమని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. వైబ్రెంట్ గుజరాత్‌తో, అదే అధికారులు, వనరులు, నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వం మరే ఇతర ప్రభుత్వం ఊహించలేనిది సాధించిందని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రభుత్వం లోపల మరియు వెలుపల కొనసాగుతున్న వ్యవస్థ, ప్రక్రియతో ఈ రోజు వైబ్రెంట్ గుజరాత్ ఒకే సారి జరిగిన కార్యక్రమం నుండి ఒక సంస్థగా మారిందని ప్రధాన మంత్రి అన్నారు.

దేశంలోని ప్రతి రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో ఉన్న వైబ్రెంట్ గుజరాత్ స్ఫూర్తిని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. సమ్మిట్ ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇతర రాష్ట్రాలను అభ్యర్థించడాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.

20వ శతాబ్దపు గుజరాత్ గుర్తింపు, వ్యాపార ఆధారితమైందని పేర్కొన్న ప్రధాన మంత్రి, 20వ శతాబ్దం నుండి 21వ శతాబ్దానికి జరిగిన పరివర్తన గుజరాత్ వ్యవసాయంలో పవర్‌హౌస్‌గా మరియు ఆర్థిక కేంద్రంగా మారడానికి దారితీసిందని, పారిశ్రామిక, ఉత్పాదక పర్యావరణ వ్యవస్థగా గుర్తింపు పొందిందని తెలిపారు. గుజరాత్ వాణిజ్య ఆధారిత ఖ్యాతిని బలపరిచిందని కూడా ఆయన పేర్కొన్నారు. ఆలోచనలు, ఆవిష్కరణలు, పరిశ్రమలకు ఇంక్యుబేటర్‌గా పనిచేస్తున్న వైబ్రెంట్ గుజరాత్‌కు ఇటువంటి పరిణామాల విజయానికి ప్రధాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. సమర్థవంతమైన విధాన రూపకల్పన, సమర్థవంతమైన ప్రాజెక్ట్ అమలుతో సాధ్యమైన గత 20 సంవత్సరాల నుండి సాధించిన విజయ గాథలు, కేస్ స్టడీలను ప్రస్తావిస్తూ, టెక్స్‌టైల్, వస్త్ర పరిశ్రమలో పెట్టుబడులు, ఉపాధి వృద్ధికి ప్రధాన మంత్రి ఉదాహరణగా చెప్పారు. ఎగుమతుల్లో రికార్డు వృద్ధి సాధించిందని తెలిపారు. 2001తో పోల్చితే పెట్టుబడులు 9 రెట్లు పెరిగాయని, తయారీ రంగంలో 12 రెట్లు పెరిగిందని, భారతదేశ రంగుల తయారీలో 75 శాతం, సహకారం, వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల్లోనూ, పెట్టుబడిలో అత్యధిక వాటా ఉన్న ఆటోమొబైల్ రంగాన్ని శ్రీ మోదీ స్పృశించారు. దేశం, 30,000 కంటే ఎక్కువ కార్యాచరణ ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు, వైద్య పరికరాల తయారీలో 50 శాతానికి పైగా వాటా మరియు కార్డియాక్ స్టెంట్ల తయారీలో 80 శాతం వాటా, ప్రపంచంలోని 70 శాతానికి పైగా వజ్రాల ప్రాసెసింగ్, భారతదేశ వజ్రాల ఎగుమతులకు 80 శాతం సహకారం, మరియు సిరామిక్ టైల్స్, శానిటరీ వేర్ మరియు వివిధ సిరామిక్ ఉత్పత్తుల తయారీ యూనిట్లతో దేశంలోని సిరామిక్ మార్కెట్‌లో 90 శాతం వాటా ఉంది. ప్రస్తుత లావాదేవీ విలువ 2 బిలియన్ అమెరికన్ డాలర్లతో భారతదేశంలో గుజరాత్ అతిపెద్ద ఎగుమతిదారు అని కూడా శ్రీ మోదీ తెలియజేశారు. "రాబోయే కాలంలో డిఫెన్స్ తయారీ చాలా పెద్ద రంగం అవుతుంది'' అన్నారాయన.

"మేము వైబ్రెంట్ గుజరాత్‌ను ప్రారంభించినప్పుడు, ఈ రాష్ట్రం దేశ ప్రగతిలో గ్రోత్ ఇంజిన్‌గా మారాలనేది మా ఉద్దేశం. ఈ దృక్పథం వాస్తవంగా మారడాన్ని దేశం చూసింది. 2014లో భారత్‌ను ప్రపంచ వృద్ధి ఇంజిన్‌గా మార్చాలనే లక్ష్యం అంతర్జాతీయ ఏజెన్సీలు, నిపుణులలో కదలిక తెచ్చింది" అని ఆయన అన్నారు. "ఈ రోజు భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. ఇప్పుడు మనం భారతదేశం ప్రపంచ ఆర్థిక శక్తిగా మారే మలుపులో నిలబడి ఉన్నాం. ఇప్పుడు భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాల్సి ఉంది." అని ప్రధాని స్పష్టం చేశారు. భారతదేశానికి కొత్త అవకాశాలను అందించడంలో సహాయపడే రంగాలపై దృష్టి పెట్టాలని ఆయన పారిశ్రామికవేత్తలను కోరారు. స్టార్టప్ ఎకోసిస్టమ్, అగ్రి-టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, శ్రీ అన్నకు ఊపందుకునే మార్గాల గురించి చర్చించాలని ఆయన కోరారు.

ఆర్థిక సహకార సంస్థలకు పెరుగుతున్న ఆవశ్యకత గురించి మాట్లాడిన ప్రధాన మంత్రి, గిఫ్ట్ సిటీకి పెరుగుతున్న ఔచిత్యాన్ని గురించి వ్యాఖ్యానించారు. "గిఫ్ట్ సిటీ మా మొత్తం ప్రభుత్వ విధానాన్ని ప్రతిబింబిస్తుంది. ఇక్కడ కేంద్రం, రాష్ట్రం, ఐఎఫ్ఎస్సి అధికారులు ప్రపంచంలోనే అత్యుత్తమ నియంత్రణ వాతావరణాన్ని సృష్టించేందుకు కలిసి పని చేస్తారు. దీనిని ప్రపంచవ్యాప్తంగా పోటీ ఆర్థిక మార్కెట్‌గా మార్చడానికి మనం ప్రయత్నాలను ముమ్మరం చేయాలి", అన్నారాయన.

విరామం ఇవ్వడానికి ఇది సమయం కాదని ప్రధాని అన్నారు. "గత 20 సంవత్సరాల కంటే రాబోయే 20 సంవత్సరాలు చాలా ముఖ్యమైనవి. వైబ్రెంట్ గుజరాత్ 40 ఏళ్లు పూర్తి చేసుకుంటే, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి శతాబ్దికి ఎంతో దూరంలో లేదు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన, స్వావలంబన కలిగిన దేశంగా మార్చే రోడ్‌మ్యాప్‌ను రూపొందించాల్సిన సమయం ఇది", ఈ సమ్మిట్ ఈ దిశగా సాగుతుందనే ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గుజరాత్ గవర్నర్ శ్రీ ఆచార్య దేవవ్రత్, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్, పార్లమెంటు సభ్యుడు శ్రీ సీఆర్ పాటిల్, గుజరాత్ ప్రభుత్వ మంత్రులు, పరిశ్రమల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అహ్మదాబాద్‌లోని సైన్స్ సిటీలో వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 20 సంవత్సరాల వేడుకను పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో పరిశ్రమ సంఘాలు, వర్తక, వాణిజ్య రంగానికి చెందిన ప్రముఖులు, యువ పారిశ్రామికవేత్తలు, ఉన్నత, సాంకేతిక విద్యా కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 20 సంవత్సరాల క్రితం అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ప్రారంభమైంది. 28 సెప్టెంబర్ 2003న, వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ ప్రయాణం ప్రారంభమైంది. కాలక్రమేణా, ఇది గ్లోబల్ ఈవెంట్‌గా రూపాంతరం చెందింది, భారతదేశంలోని ప్రధాన వ్యాపార శిఖరాగ్ర సమావేశాలలో ఒకటిగా హోదాను పొందింది. 2003లో దాదాపు 300 మంది అంతర్జాతీయ భాగస్వాములతో, 2019లో 135 పైగా దేశాల నుండి వేలాది మంది ప్రతినిధుల నుండి సమ్మిట్ అఖండమైన భాగస్వామ్యాన్ని సాధించింది.

గత 20 సంవత్సరాలలో, వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ "గుజరాత్‌ను ఒక ప్రాధాన్య పెట్టుబడి గమ్యస్థానంగా మార్చడం" నుండి "నవ భారతాన్ని రూపొందించడం" వరకు అభివృద్ధి చెందింది. వైబ్రెంట్ గుజరాత్ అసమాన విజయం, దేశం మొత్తానికి ఒక రోల్ మోడల్‌గా మారింది. ఇతర భారతీయ రాష్ట్రాలను కూడా ఇటువంటి పెట్టుబడి సదస్సుల నిర్వహణకు స్ఫూర్తి దాయకంగా నిలిచింది.

# టిపిసిసి ఇంచార్జ్ మానిక్ రావు ఠాక్రేతో బిసి సంఘాల బేటి

## -అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు అరవై టికెట్లుఇవ్వాలని కోరిన జాజుల శ్రీనివాస్ గౌడ్
## -బీసీల విషయంలో రాహూల్ మాట్లాడుతానని ఠాక్రే హమీ



హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ స్థానాల కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భైరి రవి కృష్ణ తో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్రావు ఠాక్రే కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లను కేటాయించాలని కోరారు. అలాగే కర్ణాటక రాష్ట్రం తరాలు ఇక్కడ కూడా బీసీ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి ఇవ్వాలని, ఉదంపూర్ డిక్లరేషన్ కచ్చితంగా అమలు చేయాలని, ప్రతి ఉమ్మడి జిల్లాను యూనిట్ గా తీసుకొని బీసీలకు 50 శాతం టికెట్ కేటాయించాలని, బీసీల్లోని అన్ని కులాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కలిసి వినతి పత్రం సమర్పించారు. మాణిక్రావు ఠాక్రే ను కలిసిన వారి లోతాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు, గొడుగు మహేష్ యాదవ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, రావుల కోల్ నరేశ్ ప్రజాపతి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, వరికుప్పల మధు బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,నర్సింహా నాయక్ ఎస్సి ,ఎస్టీ,బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు, గణగాని నాగరాజు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి,బీసీ సంఘం నాయకులు గుంటి మహేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ సేవలను యావత్ రైతు లోకం ఎప్పటికి మర్చిపోదు : మంత్రి వేముల

నిజామాబాద్, సెప్టెంబర్ 28: భారతదేశ హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ మరణం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. స్వామినాథన్ పరిశోధనలతో దేశంలోని ఆహార కొరతను తీర్చారని కొనియాడారు. ఆయన కృషి వల్ల దేశీయంగా ఆహార స్వయం సమృద్ధి సాదించామని తెలిపారు.

ఆయన పరిశోధనలతో అధిక దిగుబడులు సాధించడం ద్వారా రైతుల ఆధాయం మెరుగుపడిందని, స్వామినాథన్ మృతి భారతీయ వ్యవసాయ రంగానికి తీరని లోటు అని అన్నారు. స్వామినాథన్ సేవలు యావత్ రైతులోకం ఎన్నటికీ మరువదన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల కోసం కెపాసిటీ బిల్డింగ్ ప్లాన్ (సిబిపి)ని ప్రారంభించిన డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:కేంద్ర సైన్స్ & టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), ఎంఓఎస్ పిఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్ డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రభుత్వ ఉద్యోగుల కోసం కెపాసిటీ బిల్డింగ్ ప్లాన్ (సిబిపి)ని ఈరోజు న్యూ ఢిల్లీలోని డిఓపిటి ప్రధాన కార్యాలయంలో డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభించారు.

డిఓపిటితో సంప్రదించి కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ (సిబిసి) ఈ ప్రణాళికను రూపొందించింది.

ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు మరియు నైపుణ్యాలు మరియు సంపాదించిన సామర్థ్యాలను బట్టి అధికారులు మరియు సిబ్బందిని హేతుబద్ధీకరించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేపట్టిన కొత్త చొరవ సిబిపి అని అన్నారు. ఇది ప్రభుత్వ కార్యాలయాల పరివర్తనకు ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు.

"ప్రభుత్వంలో సులభమైన ఆర్థిక మరియు పర్యావరణ అనుకూల పనితీరుకు దారితీసే ఈ-గవర్నెన్స్‌పై ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు.

ఇది సులువు విశదీకరణను సూచిస్తుంది. ఇఆఫీస్ ఆర్థిక వ్యవస్థకు దారి తీస్తుంది.

ఇది ఫైల్ పనిని తొలగించడం వలన సమయం మాత్రమే కాకుండా పర్యావరణ అనుకూలమైనది. ప్రధాని మోదీ ప్రారంభించిన పరిపాలనా సంస్కరణలు సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు అవినీతి రహిత పరిపాలనను సృష్టించే లక్ష్యంతో ఉన్నాయి" అని అన్నారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ కర్మయోగి ప్రారంభం మాడ్యూల్‌ను ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఇండక్షన్ ట్రైనింగ్‌లో భాగంగా చేశామని రోజ్‌గార్ మేళా కింద ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన కొత్త రిక్రూట్‌లకు కూడా అదే అమలు చేశామని చెప్పారు. దీనికి 6వ సీక్వెల్‌గా నిన్న 51,000 మంది యువతకు ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ లెటర్‌లను అందజేశారని తెలిపారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మన అభ్యాసం మరియు పని సంస్కృతిని విస్తృతం చేయబోతున్నందున వివిధ శిక్షణా మాడ్యూళ్లను నిరంతరం నవీకరించాలని మరియు సవరించాలని సిబిసికి డిఓపిటి మంత్రి పిలుపునిచ్చారు.

"ఈ సాంకేతికత యుగంలో రెట్టింపు సమయం ఐదు సంవత్సరాల నుండి ఒక సంవత్సరం కంటే తక్కువకు కుదించబడింది" అని మంత్రి తెలిపారు.

ఏఎస్ఓ స్థాయి నుండి జెఎస్ వరకు అన్ని స్థాయిల ప్రభుత్వ ఉద్యోగులకు ఐగాట్ శిక్షణా మాడ్యూల్స్ మరియు సెక్రటరీల కోసం కూడా కొన్ని ఎంపిక చేసిన కోర్సులను రూపకల్పన చేసినందుకు సిబిపిని ప్రశంసిస్తూ, మంత్రుల కోసం కూడా ఇదే విధమైన శిక్షణా మాడ్యూల్‌ను రూపొందించాలని డాక్టర్ జితేంద్ర సింగ్ సిబిసి ఛైర్మన్ శ్రీ ఆదిల్ జైనుల్‌భాయ్‌ను కోరారు.

ఐగాట్ ప్లాట్‌ఫామ్‌లో 700 కోర్సులను ప్రవేశపెట్టినట్లు సీబీసీ చైర్మన్ మంత్రికి తెలియజేశారు. దాదాపు 3 మిలియన్ల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో, 1 మిలియన్ సిబ్బంది రైల్వేలో, మరో 1 మిలియన్ మంది సిఏపిఎఫ్‌లలో మరియు మిగిలిన 1 మిలియన్ మంది మినిస్ట్రీలు మరియు డిపార్ట్‌మెంట్లలో ఉన్నారని ఆయన చెప్పారు. 80% నైపుణ్యాలు క్రియాత్మక మరియు ప్రవర్తనా నైపుణ్యాలకు సంబంధించినవి అయితే కేవలం 20% నిర్దిష్ట పనులు మరియు పాత్రలకు సంబంధించిన డొమైన్ ఆధారితవి. మిషన్ కర్మయోగి మరియు ఐగాట్ 'కరంచారి'లను 'కరమయోగులు'గా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని ఆయన చెప్పారు.

# బండ్లగూడ జాగీర్ గణేష్ లడ్డూ ఏ రూ.1.26 కోట్లు



హైదరాబాద్, సెప్టెంబర్ 28:హైదరాబాద్ నగరంలో గణేష్ నిమజ్జనం వైభవంగా కొనసాగుతుంది. గణేశ్ ఉత్సవాల్లో చివరి రోజైన నిమజ్జనం రోజు లడ్డూ వేలం పాటలు పోటాపోటీగా సాగుతున్నాయి. ఇందుకోసం ఎంతైనా వెచ్చించడానికి వెనకాడటం లేదు. మరోవైపు గణనాథుడి లడ్డూల వేలం ప్రక్రియ కూడా జోరుగా సాగుతుంది. ఆది దేవుడైన గణపతి ప్రసాదాన్ని సొంతం చేసుకోవడానికి భక్తులు పోటీపడుతున్నారు.

హైదరాబాద్‌లోని బండ్లగూడ జాగీర్‌లో లంబోదరుడి చేతిలోని లడ్డూ రికార్డు ధర పలికింది. కీర్తి రిచ్మండ్ విల్లాస్‌లో జరిగిన వేలంలో వినాయకుడి లడ్డూ ఏకంగా రూ. 1.26 కోట్లు పలికింది. విల్లాలోని కమ్యూనిటీ మొత్తం కలిసి ఆ లడ్డూను సొంతం చేసుకుంది.

# వినాయకుడికి విశేష పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్



హైదరాబాద్, సెప్టెంబర్ 28:వినాయక చవితి నిమజ్జనోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో విశేష పూజలు నిర్వహించారు. మణికొండ నవజ్యోతి యోజన సంఘం వినాయక మండపంలో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఇతర నాయకులు, సంఘం సభ్యులు ఉన్నారు.

అదేవిధంగా మణికొండ క్వార్టర్స్ దివ్య జ్యోతి యూత్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద కూడా మున్సిపల్ చైర్మన్ నరేందర్, స్థానిక కౌన్సిలర్ శైలజ, తదితరులు పూజలో పాల్గొన్నారు.

# ఇండోర్‌లో ఇండియా స్మార్ట్ సిటీస్ అవార్డ్ కాంటెస్ట్ (ఐఎస్ ఏసి) 2022 విజేతలను సన్మానించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఈ రోజు (2023, సెప్టెంబర్ 27) ఇండోర్ లో ఇండియా స్మార్ట్ సిటీస్ అవార్డ్ కాంటెస్ట్ (ఐఎస్ ఏసి) 2022 నాల్గవ ఎడిషన్ విజేతలను సత్కరించారు. 2018 నుంచి భారత ప్రభుత్వ గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన స్మార్ట్ సిటీస్ మిషన్ కింద ఐఎస్ఏసి ని నిర్వహిస్తున్నారు. మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ మంగుభాయ్ సి పటేల్, ఎం ఒ హెచ్ యుఎ మంత్రి శ్రీ హర్ దీప్ సింగ్ పూరి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్, ఎం ఒ హెచ్ యుఎ సహాయ మంత్రి శ్రీ కౌశల్ కిశోర్, మధ్యప్రదేశ్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ భూపేంద్ర సింగ్ తో సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో దేశ పెట్టుబడులు పెరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పట్టణాభివృద్ధిలో మన దేశం మొత్తం పెట్టుబడులు గత దశాబ్దంలో మునుపటి కంటే 10 రెట్లు ఎక్కువగా ఉన్నాయని ఆమె ప్రశంసించారు. "ఉత్తమ విధానాలను అమలు చేయడంలో, వృద్ధి చెందగల వ్యాపార నమూనాలను అభివృద్ధి చేయడంలో స్మార్ట్ సిటీస్ మిషన్ పాత్ర చాలా ముఖ్యమని" ఆమె అన్నారు.

పట్టణాభివృద్ధికి సంబంధించిన అంశాలపై జీ-20 దృష్టి సారించడం గురించి రాష్ట్రపతి ప్రస్తావించారు. "జి 20 ఉప సమూహమైన అర్బన్ 20, నగరాల మధ్య కనెక్టివిటీ స్థిరమైన అభ్యాసాన్ని స్థాపించడానికి ప్రయత్నించిందని ఆమె చెప్పారు. సుస్థిరాభివృద్ధికి ప్రాధాన్యమివ్వడంలో నగరాల నిర్వహణ కిలక పాత్ర పోషిస్తుందనే సమిష్టి సందేశాన్ని కూడా దీని ద్వారా ఇచ్చారు. అందువల్ల, ప్రపంచంలోని ఉత్తమ నిర్వహణ నగరాల ఉత్తమ పద్ధతులు ,వ్యాపార నమూనాల నుండి మనం నేర్చుకోవాలి . అలాగే మన విజయవంతమైన ప్రయత్నాలను ఇతర దేశాలతో పంచుకోవాలి. సంపూర్ణ, సుస్థిర అభివృద్ధికి స్థానిక ,అంతర్జాతీయ స్థాయిలో సహకారం అవసరం " అని రాష్ట్రపతి అన్నారు.

స్మార్ట్ సిటీల్లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ల (ఐసిసిసి) ప్రాముఖ్యతను ప్రస్తావించిన రాష్ట్రపతి, మొత్తం 100 స్మార్ట్ సిటిలలో ఐసిసిసిలు ఉన్నాయని, ఇవి డేటాను ఉపయోగించి నిర్ణయాలు తీసుకుంటున్నాయని అన్నారు. శాంతిభద్రతల బలోపేతానికి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతున్నాయి. "ముఖ్యంగా మహిళల భద్రత కోసం మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ 100 స్మార్ట్ సిటీలలో చేస్తున్న ప్రయత్నాలు మన 4800 కి పైగా పట్టణాలు ,నగరాలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని నేను విశ్వసిస్తున్నాను" అని రాష్ట్రపతి అన్నారు.

ఈ సందర్భంగా దేశంలోని వివిధ నగరాల మేయర్లు, మున్సిపల్ కమిషనర్లు కొత్త ఆత్మవిశ్వాసంతో, కొత్త శక్తితో ముందుకు సాగాలని రాష్ట్రపతి కోరారు. ''మీరందరూ మీ నగరాలలో ఈ సదస్సులో పంచుకున్న విజయవంతమైన ప్రయత్నాల సమాచారాన్ని ఉపయోగించుకుంటారని నేను ఆశిస్తున్నాను. ఇలా చేయడం ద్వారా మీరందరూ ఈ కార్యక్రమాన్ని మరింత అర్థవంతంగా మారుస్తారు", అని ఆమె అన్నారు.

ఈ సందర్భంగా గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణ కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పరివర్తనాత్మక దార్శనికతను పంచుకున్నారు. స్మార్ట్ సిటీస్ మిషన్ 'న్యూ అర్బన్ ఇండియా' కోసం గౌరవ ప్రధాన మంత్రి దార్శనికతను ప్రతిబింబిస్తుందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే భారతదేశ లక్ష్యంలో ఇది ఒక కీలక భాగమని ఆయన వివరించారు.

స్మార్ట్ సిటీస్ మిషన్ భారతదేశ పట్టణ పర్యావరణ వ్యవస్థలలో సృజనాత్మకతను ప్రేరేపించిందని, అదే సమయంలో భారతదేశంలోని 100 అతిపెద్ద నగరాల్లో ప్రధాన మౌలిక సదుపాయాలను కల్పించి, సేవలను బలోపేతం చేసిందని శ్రీ పూరి అన్నారు. ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థలు, భాగస్వామ్య నగరాలు, విద్యారంగం, పారిశ్రామిక రంగాలతో లోతైన భాగస్వామ్యాలను పెంపొందించుకుందని ఆయన చెప్పారు.

మరీ ముఖ్యంగా, ప్రత్యేక ప్రయోజన వాహనాల (ఎస్ పివి) ద్వారా చాలా అవసరమైన సాంకేతిక , నిర్వహణ మద్దతును అందించడం ద్వారా దేశంలో మూడవ స్థాయి పాలనను సాధికారం చేసిందని, ఇది పౌర-కేంద్రీకృత, భవిష్యత్తు సన్నద్ధ సామాజిక, ఆర్థిక, సంస్థాగత ,భౌతిక మౌలిక సదుపాయాల నిర్మాణానికి దారితీసిందని మంత్రి వివరించారు.

కెమెరాలు, ఐ ఒ టి పరికరాలు, సెన్సర్లు, ఇతర సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించడం ద్వారా సరైన సమయం లో నిర్ణయాలు (రియల్ టైమ్ డెసిషన్ మేకింగ్) సామర్థ్యాలను అందించే 100 ఆపరేషనల్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు (ఐసిసిసిలు) మహమ్మారి సమయంలో నగర పాలకులకు సమాచారాన్ని సేకరించడానికి, వ్యూహాలను అభివృద్ధి చేయడానికి , పౌర విధులను నిర్వహించడానికి 'వార్ రూమ్స్'గా పనిచేశాయని ఆయన చెప్పారు.

స్మార్ట్ సిటీస్ మిషన్ సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, రూ.1,71 ,044 కోట్ల విలువైన మొత్తం 7,934 ప్రాజెక్టులు మంజూరయ్యాయని, మిషన్ కింద రూ.1,10,794 కోట్ల విలువైన 6,069 ప్రాజెక్టులు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి తెలిపారు. రూ.60,250 కోట్ల విలువైన మరో 1,865 ప్రాజెక్టులు 2024 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టుచెప్పారు. "అంతేకాక, సుమారుగా. ఇప్పటివరకు రూ.25,000 కోట్ల విలువైన పీపీపీ ప్రాజెక్టులు అందించాం. మిషన్ కింద 2,700 కిలోమీటర్లకు పైగా స్మార్ట్ రోడ్లు నిర్మించాము. దాదాపు 7,000 స్మార్ట్ తరగతి గదులను నిర్మించారు. 50 లక్షలకు పైగా ఎల్ఈడీ/సోలార్ లైట్లను ఏర్పాటు చేశారు. 300కు పైగా స్మార్ట్ హెల్త్ సెంటర్లను నిర్మిం చారు" అని తెలిపారు. ప్రజల భద్రతను మెరుగుపరిచేందుకు 1,884 ఎమర్జెన్సీ కాల్ బాక్స్ లు, 3,000 పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, ట్రాఫిక్ ఎన్ ఫోర్స్ మెంట్ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఇండోర్ నగరం పట్టణ పరిపాలనలో అత్యుత్తమంగా ఉందని అభినందించిన శ్రీ హర్దీప్ ఎస్ పూరి, ఇండోర్ అనేది అవార్డులు ప్రశంసలు గెలుచుకోవడానికి పర్యాయపదమని అన్నారు. వ్యర్థాల నిర్వహణ, కార్బన్ క్రెడిట్స్, డిజిటల్ టెక్నాలజీ, పబ్లిక్ ఓపెన్ స్పేస్ లలో నూతన ఆవిష్కరణలకు ఇది మార్గదర్శకంగా నిలిచింది. ఇండోర్ భారతదేశంలోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా నగరాలకు పట్టణ పాలన పౌర భాగస్వామ్యానికి ఒక నమూనాగా ఉందని, స్థిరత్వానికి ఈ సిటీ కొత్త కొలమానాన్ని నిర్దేశించిందని ఆయన అన్నారు.

ప్రాజెక్టులు, కార్యక్రమాలకు అవార్డులు అందుకున్న 31 నగరాలను మంత్రి అభినందించారు. "మీ గుర్తింపు అర్హత కలిగినది: అవార్డుల కోసం ఈ ఏడాది 840కి పైగా దరఖాస్తులు వచ్చాయి" అని మంత్రి తెలిపారు.

ఇండోర్ తరువాత నగరాల్లో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన సూరత్, ఆగ్రా లను, రాష్ట్రాలలో తమిళనాడు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లను మంత్రి ప్రశంసించారు.

అంతకుముందు మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ మంగుభాయ్ సి పటేల్ ఈ క్రింది 4 పత్రాలను విడుదల చేశారు, అవి: (ఎ) ఐసాక్ అవార్డులు 2022 సంకలనం, (బి) ఎస్ సివిఎమ్ న్యూస్ లెటర్ సంకలనం, (సి) ఐక్యరాజ్యసమితి హేబిటాట్ నివేదిక: స్మార్ట్ సిటీస్ మిషన్ - స్థానికీకరణ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (డి) ఐసాక్ అవార్డులు 2023 బ్రోచర్ (ఇ-రిలీజ్).

పట్టణ ఆవిష్కరణలలో ముందంజలో ఉండటం ద్వారా నగరాభివృద్ధిలో విప్లవాత్మక మార్పులకు నాయకత్వం వహిస్తున్న మొత్తం 100 స్మార్ట్ సిటీలు ఈ సదస్సులో ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఈ కార్యక్రమం మిషన్ కింద నగరాలు చేసిన ఆదర్శవంతమైన పనిని ప్రదర్శించడానికి ఒక వేదికను అందించడమే కాకుండా, పీర్-పీర్ లెర్నింగ్ , ఉత్తమ పద్ధతులను వ్యాప్తి చేయడానికి కూడా వీలు కల్పించింది.

స్మార్ట్ సిటీస్ మిషన్ కింద నగరాలు చేపట్టిన అవార్డుల ప్రదాన కార్యక్రమాలను విస్తృతంగా ప్రదర్శించిన ఈ సదస్సును 2,000 మందికి పైగా సందర్శించారు. 5 స్టేట్/యూటీ స్టాల్స్, 13 సిటీ స్టాల్స్, 15కి పైగా ప్రాజెక్ట్ మోడల్స్ ఉన్నాయి. వాకింగ్ వీధులు, ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టం (ఐటీఎంఎస్ ), స్మార్ట్ సైనేజీలతో స్మార్ట్ స్ట్రీట్ ను రూపొందించారు. ఇండోర్, సూరత్, చండీగఢ్, అహ్మదాబాద్, బెళగావి, రాంచీ వంటి నగరాలకు చెందిన అవార్డు గ్రహీత నగర సి ఇ ఒ లతో చర్చలు జరిపారు. ఉత్తేజకరమైన చర్చలు పీర్-టు-పీర్ లెర్నింగ్ కు దారితీసే విధంగా కూడా నిర్వహించబడింది.

## వ్యాపారాన్ని సులభతరం చేయడానికి ఎన్‌హెచ్ఏఐ చర్యలు తీసుకుంటుంది

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:వ్యాపార సౌలభ్యాన్ని మరింత మెరుగుపరచడానికి మరియు నిర్మాణ నాణ్యతను మెరుగుపరచడానికి, ఎన్ హెచ్ ఏ ఐ ఛైర్మన్, శ్రీ సంతోష్ కుమార్ యాదవ్, జాతీయ రహదారుల నిర్మాణం లో గుంతలు లేని జాతీయ రహదారులను నిర్ధారించడానికి అత్యధిక నాణ్యతా ప్రమాణాలను పాటించేలా నేషనల్ హైవేస్ బిల్డర్ ఫెడరేషన్ ప్రతినిధులతో సమావేశానికి నాయకత్వం వహించారు.

డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీలో ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం, డిజైన్ లోపాలను గుర్తించి సరిచేయడానికి మరియు ప్రణాళికలను మెరుగుపరచడానికి మరియు నష్టాలను తగ్గించడానికి ప్రాజెక్ట్ బృందాలను సన్నద్ధం చేయడం గురించి, అడ్డంకులను తొలగించడం మరియు సిస్టమ్ మెరుగుదలను అందించడం ద్వారా కార్యాచరణ సామర్థ్యాన్ని ప్రోత్సహించడంపై కూడా ప్రాధాన్యత ఇవ్వబడింది. ఈ చర్యలు జాతీయ రహదారులపై భద్రత మరియు వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడానికి నాణ్యత మరియు నిర్మాణం యొక్క ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడానికి సహాయపడతాయి.

# నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రహదారుల నిర్మాణం.. ఎమ్మెల్యే దాసరి



కరీంనగర్, సెప్టెంబర్ 28:నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రహదారుల నిర్మాణం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలియజేశారు. బుధవారం జూలపల్లి మండలం నాగులపల్లిలో నాగులపల్లి నుండి భూపాలపట్నం వరకు ఒక కోటి 60 లక్షల డిఎంఎఫ్టి నిధులతో నిర్మించ తలపెట్టిన రహదారి పనులను ప్రారంభించారు.

అనంతరం మాట్లాడుతూ గత పాలకులు రహదారుల నిర్మాణం మర్చిపోయారని, 9ఏళ్లలో అనేక రోడ్లను నిర్మించామన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసిందన్నారు. అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ రమాదేవి రాంగోపాల్ రెడ్డి, సర్పంచ్ వీరయ్య యాదవ్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే.. ఎమ్మెల్యే దాసరి



కరీంనగర్, సెప్టెంబర్ 28:ఓట్ల కోసం దొంగ మాటలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటేస్తే కష్టాల పాలవుతారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలియజేశారు.

గురువారం నియోజకవర్గంలోని జూలపల్లి మండలం నాగులపల్లిలో గడప గడపకు ప్రచారం నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. అనంతరం మాట్లాడుతూ 50ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు.

ఓట్ల కోసం దొంగ హామీలు, 6గ్యారంటీలు 60 గ్యారంటీలని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఆరు గ్యారెంటీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో 4000 రూపాయల పింఛన్ వెంటనే అమలు చేయాలన్నారు.

తెలంగాణలో అమలవుతున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, కేసీఆర్ కిట్టు లాంటి పథకాలను అక్కడా అమలు చేయాలన్నారు. 40ఏళ్లలో నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదని, 9ఏళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి మరోసారి గుణపాఠం చెప్పాలన్నారు. గత రెండు పర్యాయాలు ఆదరించిన విధంగానే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. సీఎంగా మూడోసారి కేసీఆర్ గెలవడం ఖాయమని, పెద్దపల్లిలో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ రమాదేవిరాంగోపాల్ తో పాటు భారత రాష్ట్ర సమితి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొదటిసారి, తమిళనాడులోని వి.ఓ.సి. నౌకాశ్రయం ద్వారా గ్రీన్ అమ్మోనియా దిగుమతి




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:సెప్టెంబర్ 23, 2023న, తమిళనాడులోని వి.ఓ. చిదంబరనార్ పోర్టు అథారిటీ, 3లీ20 ఐఎస్ఓ గ్రీన్ అమ్మోనియా కంటైనర్లను విజయవంతంగా నిర్వహించింది. నౌకాశ్రయానికి వచ్చిన గ్రీన్ అమ్మోనియా బరువు 37.4 టన్నులు. ఈజిప్టులోని డామిట్టా పోర్టు ఆ కంటైనర్లు వచ్చాయి. టుటికోరిన్ ఆల్కలీ కెమికల్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (టీఎఫ్ఎల్), గ్రీన్ అమ్మోనియాను తెప్పించింది.

సాధారణంగా, గ్రే అమ్మోనియాను సోడా యాష్ ఉత్పత్తిలో ఉపయోగిస్తారు. కేంద్ర ప్రభుత్వ 'గో గ్రీన్' చొరవలో భాగంగా, గ్రీన్ సోడా యాష్‌ను ప్రయోగాత్మకంగా ఉత్పత్తి చేయడానికి గ్రీన్ అమ్మోనియాను టీఎఫ్ఎల్ దిగుమతి చేసుకుంది. లభ్యతను బట్టి, ఈ సంవత్సరం 2000 మెట్రిక్ టన్నుల గ్రీన్ అమ్మోనియాను దిగుమతి చేసుకోవాలని టీఎఫ్ఎల్ యోచిస్తోంది.

24.09.2023న, వి.ఓ. చిదంబరనార్ పోర్ట్ ఒకే రోజులో 2,01,204 మెట్రిక్ టన్నుల సరకును నిర్వహించి 'ఒక రోజులో అత్యధిక సరకు నిర్వహణ' రికార్డును సృష్టించారు. 26.08.2023న ఉన్న 2,00,642 మెట్రిక్ టన్నుల రికార్డును అధిగమించారు. కంటెయినర్ (1, 03,528), థర్మల్ బొగ్గు (35,018), పారిశ్రామిక బొగ్గు (27,233), సున్నపురాయి (12,8 68), సల్ఫ్యూరిక్ యాసిడ్ (10,930), ఇతర కార్గోలు (11,627) ఈ రికార్డుకు "హరిత నౌకాశ్రయం కార్యక్రమాలను చేపట్టడంలో వి.ఓ. చిదంబరనార్ పోర్టు భారతదేశంలోని ప్రధాన ఓడరేవులకు నమూనాగా నిలిచింది. కార్బన పాదముద్రను తగ్గించేలా హరిత ఉత్పత్తులను ఉపయోగించేందుకు మన పోర్టు వ్యాపార భాగస్వాములు, వాటాదార్లు వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ఈ ప్రత్యేక సందర్భంగా, టీ ఎఫ్ ఎల్ హరిత చొరవకు అభినందనలు తెలియజేస్తున్నాను. వారి భవిష్యత్ ప్రయత్నాలు విజయవంతం కావాలని కోరుకుంటున్నాను" అని వి.ఓ. చిదంబరనార్ పోర్టు అథారిటీ అధ్యక్షుడు (తాత్కాలిక బాధ్యతలు) శ్రీ బిమల్ కుమార్ ఝా చెప్పారు.

# మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం వచ్చే మూడేళ్లలో ఉమ్మడిగా రూ.55,000 కోట్ల రుణాలు ఇవ్వడానికి ఎంఓయూ కుదుర్చుకున్న ఆర్ఈసీ, పీఎన్‌బీ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:విద్యుత్, మౌలిక సదుపాయాలు ఒ లాజిస్టిక్స్ రంగానికి నిధులు సమకూర్చే అవకాశాలను సంయుక్తంగా అన్వేషించడానికి ఒక కన్సార్టియంగా ఏర్పడేందుకు పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తో (పీఎన్‌బీ) ఆర్ఈసీ లిమిటెడ్ ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ రెండు సంస్థలు కలిసి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం వచ్చే మూడేళ్లలో ఉమ్మడిగా రూ.55,000 కోట్ల రుణాలు ఇవ్వడానికి ఈ ఒప్పందం కుదిరింది.

ఆర్ఈసీ కార్యనిర్వాహక డైరెక్టర్ (మౌలిక సదుపాయాలు ఒ లాజిస్టిక్స్) శ్రీ టి.ఎస్.సి. బోస్, పీఎన్‌బీ సీజీఎం (కార్పొరేట్ రుణాల విభాగం) శ్రీ రాజీవ ఈ రోజు గురుగావ్‌లో ఎంఓయూపై సంతకం చేశారు. ఆర్ఈసీ డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీ అజోయ్ చౌదరి, ఆర్ఈసీ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) శ్రీ వి.కె. సింగ్, ఆర్ఈసీ ఒ పీఎన్‌బీ సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్ఈసీ లిమిటెడ్ అనేది ఒక మహారత్న కంపెనీ. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. దీనిని 1969లో స్థాపించారు. విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ, పునరుత్పాదక శక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, హరిత హైడ్రోజన్ వంటి కొత్త సాంకేతికతల ప్రాజెక్టులకు దీర్ఘకాలిక రుణాలు, ఇతర ఆర్థిక ఉత్పత్తులను అందిస్తుంది. ఇటీవల, రహదారులు ఒ ఎక్స్‌ప్రెస్ వేలు, మెట్రో రైలు, విమానాశ్రయాలు, ఐటీ కమ్యూనికేషన్, సామాజిక ఒ వాణిజ్య మౌలిక సదుపాయాలు (విద్యా సంస్థలు, ఆసుపత్రులు), పోర్టులు ఒ ఎలక్ట్రో-మెకానికల్ (ఈఎం) పనులతో కూడిన విద్యుత్‌యేతర మౌలిక సదుపాయాల విభాగంలోకి కూడా ఆర్ఈసీ విస్తరించింది. ఆర్ఈసీ రుణ పుస్తకం విలువ రూ. 4,54,393 కోట్లకు పైగా ఉంది.పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఒక ప్రభుత్వ సెక్టార్ బ్యాంక్. దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ వ్యాపారంలో పాలుపంచుకుంటోంది, అవస్థాపన ప్రాజెక్టులకు నిధులు అందిస్తుంది. మన దేశంలోని అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఇది ఒకటి. ప్రపంచ దేశాల్లోనూ పీఎన్‌బీ శాఖలు పని చేస్తున్నాయి. 1894లో ప్రారంభమైన పీఎన్‌బీ, రూ. 22,14,741 కోట్ల ప్రపంచ స్థూల వ్యాపారం చేస్తోంది.

# వృద్ధులకు సహాయ వస్తువులు మరియు సహాయక పరికరాల పంపిణీ కోసం దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో 'సామాజిక అధికార శివిర్లు'

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:వికలాంగులు మరియు దేశంలోని వృద్ధులకు సాధికారత కల్పించే ప్రయత్నంలో భారత ప్రభుత్వం సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా 72 ప్రదేశాలలో ఏకకాలంలో 'సామాజిక అధికార శివిరు'లను నిర్వహించింది.

ప్రతి శిబిరం ప్రదేశంలో గౌరవ ప్రధాన మంత్రి 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌ని ప్రసారం చేయడంతో ఈవెంట్ ప్రారంభమైంది. ఇది చాలా కాలంగా దేశానికి ప్రేరణగా ఉంది, భారతదేశంలోని వివిధ ప్రాంతాల భిన్న స్వరాలు మరియు దృక్కోణాలను ఒకచోట చేర్చింది. ఆ తర్వాత, కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ మధ్యప్రదేశ్‌లోని తికమ్‌ఘర్‌లో ప్రధాన ఈవెంట్‌ను ప్రారంభించారు. ఇది 20 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలలోని ఈవెంట్ ప్రదేశాలతో ఆన్‌లైన్‌లో కనెక్ట్ అయ్యే ఫంక్షన్‌కు కేంద్ర బిందువు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ గౌరవ ప్రధాన మంత్రి "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మరియు సబ్కా ప్రయాస్" మంత్రాన్ని పాటిస్తూ మంత్రిత్వ శాఖ సామాజిక, సాంస్కృతిక, విద్యారంగం ద్వారా వృద్ధులకు ఆర్థిక సాధికారత, వారి సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడానికి వారికి సమగ్రమైన మరియు అందుబాటులో ఉండే వాతావరణాన్ని సృష్టించడం వంటి పలు కేంద్రీకృత పథకాలను అమలు చేస్తోందన్నారు.

ఈ కొత్త చొరవ దివ్యాంగులకు, వృద్ధులకు నాణ్యమైన పరికరాలు, సహాయక పరికరాలను తయారు చేసేందుకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంపై మంత్రిత్వ శాఖ పెద్దపీట వేసిందని, ప్రొస్థెసిస్ తయారీకి త్రీడీ స్కానింగ్ టెక్నాలజీపై దృష్టి సారిస్తోందని, దీని వల్ల ప్రయోజనం పొందిన మొదటి జిల్లాగా తికమ్‌గఢ్ ఉందని కేంద్ర మంత్రి తెలిపారు.

ఈ శిబిరాలు భారత ప్రభుత్వ రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకం కింద ముందుగా గుర్తించబడిన 12814 మంది వృద్ధులకు వివిధ రకాల సహాయ మరియు సహాయక పరికరాలను పంపిణీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

దేశవ్యాప్తంగా సమ్మిళిత సమాజం కోసం దృక్పథాన్ని నిర్మించడం, వృద్ధులకు సాధికారత మరియు గౌరవప్రదమైన జీవనాన్ని నిర్ధారించడం ఈ శిబిరాలను నిర్వహించడం యొక్క లక్ష్యం. ఉత్పాదక, సురక్షితమైన మరియు గౌరవప్రదమైన జీవితాలను గడపడానికి వారిని అనుమతించడమే దీని లక్ష్యం. పంపిణీ శిబిరాలను సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఏ ఎల్ ఐ ఎం సీ ఓ) సమన్వయంతో నిర్వహిస్తుంది.

వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో నిర్వహించే పంపిణీ శిబిరాల సిరీస్‌లో భాగంగా త్రిపురలోని ధలైలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ సహాయ మంత్రి కుమారి ప్రతిమా భౌమిక్ లో పాల్గొన్నారు. ఈ పంపిణీ శిబిరాలన్నీ తికమ్‌గర్‌లోని ప్రధాన కార్యక్రమ వేదికకు ఆన్‌లైన్‌లో అనుసంధానించబడ్డాయి.

ఫుట్ కేర్ యూనిట్లు, స్పైనల్ సపోర్ట్, కమోడ్‌తో కూడిన వీల్‌చైర్లు, కళ్లజోడు, కట్టుడు పళ్ళు, సిలికాన్ కుషన్లు, ఎల్ ఎస్ బెల్ట్‌లు, త్రిపాదలు, మోకాలి కలుపులు మరియు వాకర్లు వంటి వివిధ రకాల సహాయక పరికరాలు పంపిణీ చేయబడ్డాయి. ఈ సహాయక పరికరాలు లబ్ధిదారుల స్వావలంబన కోసం మరియు వారిని సమాజ ప్రధాన స్రవంతిలో కలిసిపోయేలా శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

# సఫాయిమిత్రల కోసం చండీగఢ్ స్వచ్ఛతా బహుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28: ప్రస్తుతం దేశవ్యాప్తంగా 'స్వచ్ఛతా పక్షం - స్వచ్ఛతే సేవ 2023' జోరుగా సాగుతోంది. పర్వత ప్రాంత పట్టణాలు, పర్యాటక ప్రదేశాలు మరియు బీచ్‌లలో రాష్ట్రాలు విస్తృతమైన పరిశుభ్రత ప్రచారాలలో క్రియాశీలకంగా పాల్గొంటున్నాయి. విశేషమేమిటంటే, ఇప్పటివరకు 13 కోట్ల మంది పౌరులు 15 రోజుల ప్రచారోద్యమంలో చేరారు. దానికితోడు దేశవ్యాప్తంగా వివిధ నగరాలలో పరిపాలనా సంస్థల ద్వారా 'సఫాయిమిత్ర సురక్షా శిబిరాలు' నిర్వహించడం జరుగుతోంది.

దీని ప్రాథమిక లక్ష్యం పారిశుధ్య కార్మికులు మరియు వారిపై ఆధారపడిన వారికి సంక్షేమ పథకాలను అందించడం, వారి సంపూర్ణ శ్రేయస్సు, జీవన నాణ్యతను మెరుగుపరచడంపై దృష్టి సారించి చర్యలు తీసుకోవడం.

స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా దేశప్రజలందరూ కలసికట్టుగా బాపు జయంతి సందర్భంగా అక్టోబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు స్వచ్ఛత కోసం 1 గంట శ్రమదానంలో పాల్గొని ఆయనకు 'స్వచ్ఛాంజలి' ఘటించాలని మన్ కీ బాత్ 105వ ఎపిసోడ్‌లో గౌరవనీయులైన ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛతా హి సేవా అభియాన్‌పై ప్రధానమంత్రి మాట్లాడుతూ "అక్టోబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు పరిశుభ్రతపై పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నాం. మీరు కూడా సమయాన్ని వెచ్చించి పరిశుభ్రతకు సంబంధించిన ఈ ప్రచారంలో సహకరించండి. మీరు మీ వీధిలో లేదా పరిసరాల్లో లేదా పార్క్, నది, సరస్సు లేదా మరేదైనా బహిరంగ ప్రదేశంలో కూడా ఈ పరిశుభ్రత ప్రచారంలో జత కలవవచ్చు" అని అన్నారు.

చండీగఢ్‌లో ఇటీవల 'సఫాయిమిత్ర సురక్ష శివిర్' పేరిట నాలుగు రోజుల శిబిరాన్ని నిర్వహించారు. శిబిరం సందర్భంగా దాదాపు 1,300 మంది సఫాయిమిత్రలు ఆయుష్మాన్ భారత్, అటల్ పెన్షన్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన వంటి వివిధ ప్రభుత్వ పథకాలలో తమ పేర్లు నమోదు చేసుకున్నారు, ప్రమాదాలు మరియు వైకల్యాలకు వ్యతిరేకంగా సమగ్ర బీమాను సమకూరుస్తున్నారు. అనేక మంది సఫాయిమిత్రల కుటుంబ సభ్యులు కొత్త బ్యాంక్ ఖాతాలను తెరిచారు మరియు సమీకృత బీమా ప్రతిపాదనల నుంచి ప్రయోజనం పొందారు.

చండీగఢ్ నగరపాలక సంస్థ (ఎంసిసి) తమ సఫాయిమిత్రల శ్రేయస్సు మరియు పని పరిస్థితులను మెరుగుపరచడానికి క్రియాశీల చర్యగా సారంగపూర్ గ్రామంలో అత్యాధునిక 'శానిటేషన్ బూత్'ను ప్రారంభించింది. ఈ ఆధునిక సదుపాయం సఫాయిమిత్రలు వారి సాధారణ పనిని నిర్వహించడానికి సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తుంది. దుర్భర వాతావరణ పరిస్థితుల నుండి బూత్ సఫాయి మిత్రలకు ఆశ్రయం కల్పిస్తుంది. వాటిని తీక్షణమైన సూర్యకాంతి నుండి శీతాకాలంలో ఎముకలు కొరికే చలి నుండి కాపాడుతుంది. వీటిలో తాగునీరు, ప్రథమ చికిత్స వస్తు సామగ్రి మరియు సరైన వెలుతురు వంటి అవసరమైన సౌకర్యాలు ఉన్నాయి. దానిలో ఉన్న సదుపాయాలు సఫాయిమిత్రలు రోజంతా హాయిగా పని చేయడాన్ని నిశ్చయం చేస్తుంది. కొత్తగా ఏర్పాటుచేసిన శానిటేషన్ బూత్ నగర పరిశుభ్రతను కాపాడటానికి సఫాయిమిత్రలు చేస్తున్న కృషిని, నిబద్ధతను గుర్తించి వారి పని పరిస్థితులను మెరుగుపరచాలన్న ఎంసిసి అంకితభావాన్ని ఉద్ఘాటిస్తున్నది.

సఫాయిమిత్ర సురక్షా శివిర్‌ను మరింత మెరుగుపరచడానికి, మహిళా భవన్‌లో ఒక ప్రత్యేక రూపాయి స్టోర్ స్థాపించడం జరిగింది. దానిలో ఖీఖీఖీ కేంద్రం నుండి సేకరించిన విభిన్న రకాల వస్తువులను నిల్వచేయడం జరిగింది. సఫాయిమిత్రలకు, వారి కుటుంబాలకు మద్దతు ఇచ్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ స్టోర్ నుంచి ప్రతి ఆధార్ కార్డ్ హోల్డర్ రెండు వస్తువులను ఎంపిక చేసుకోవచ్చు. స్వచ్ఛతా పఖ్వాడా ప్రచారంలో భాగంగా చండీగఢ్ చేపట్టిన శానిటేషన్ బూత్, ప్రత్యేక రూపే స్టోర్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు సఫాయిమిత్రల స్ఫూర్తిని ఉన్నత స్థానంలో ఉంచగలవు.

